సంపుటి 8 • సంచిక 5 • ఆగస్ట్ 2025 • వెల రూ.18/-

తేటతెలుపు

తెలుగు మాసపత్రిక

భావనలు

విడుదల

ప్రత్యేక సంచిక

RAMRAJ
mithu®
TOWELS
SOFT LIKE
Foam
MRITHU PREMIUM
BATH TOWELS
STORE LOCATION
Shop Online at
www.ramrajcotton.in
BAMBOO TOWELS
SIGNATURE TOWELS
TERRY TOWELS
STRIPED & CHECKERED TOWELS
SUPER SOFT & SUPER ABSORBENT
Available at Ramraj Showrooms and All Leading Textile Shops

గౌరవనీయులకు...
RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

స్వాతంత్ర్యం యొక్క నిజమైన అర్థాన్ని అవగతం చేసుకుని
అన్నివిధాలైన సమస్యల నుంచి విడుదలను పొంది
ప్రశాంతమైన జీవితాన్ని జీవించేందుకు తగిన మార్గాలను సూచించే

విడుదల

ప్రత్యేక సంచిక

అనే ఉపయుక్తమైన పుస్తకాన్ని మీకు అందించడాన్ని
గౌరవప్రదంగా భావిస్తున్నాము.

గౌరవనీయులకు...

నమస్కారం.

ఒక కార్యక్రమములో పాల్గొనేందుకు ఒక సాయంత్రంపూట పయనం చేస్తున్నాను. ప్రాథమికోన్నత పాఠశాలలో తరగతుల సమయము ముగియడంతో చివరిగంట మ్రోగించబడింది. గంట కొట్టిన కొన్ని క్షణాలలోనే విద్యార్థినీవిద్యార్థులు ఉత్సాహంతో కేకలేస్తూ పాఠశాల ప్రాంగణం నుంచి బయటకు పరుగులు పెడుతుండటాన్ని చూశాను. గూట్లో బంధించబడిన పక్షులు విడుదలను పొంది ఆకాశం వైపుకు రెక్కలాడించుకుంటూ వెళ్తున్నట్లుగా విద్యార్థినీవిద్యార్థులు పరుగులు పెడుతోన్న ఆ దృశ్యం, చిన్నప్పటి నా పాఠశాల రోజులను గుర్తుకుతెచ్చింది. 'వాన కురిస్తే సెలవు ఇస్తారా?' అంటూ కలెక్టర్ కార్యాలయానికి, దూరవాణి ద్వారా అడుగుతుండే సంఘటనలను చూస్తూనేవున్నాము. పాఠశాలకు వెళ్ళేందుకు విద్యార్థినీవిద్యార్థులు ఎందుకు ఇష్టపడటంలేదనే ప్రశ్నకు సరైన సమాధానాన్ని వెదకాలి.

50 సంవత్సరాలకు ముందు, నేను చదువుకున్న కాలం నుంచి ఇప్పటివరకు ఈ దృశ్యం మారలేదనే విషయం అర్థమయ్యింది. పాఠశాలకు వెళ్ళడమనేది చెఱసాలకు వెళ్ళినట్లుగా ఓ భావన, పాఠశాల నుంచి బయటపడటమనేది విడుదల అనే భావనను అందిస్తూ ఉంటుంది. చదువుపట్ల ఆసక్తి తగ్గిపోయి పాఠశాల చదువును పూర్తి చేయకుండా పాఠశాల నుంచి బయటపడటాన్ని గురించి తలుచుకుంటూ పలుమార్లు వేదనలో మునిగిపోయాను. పాఠశాల పరిస్థితులు నన్ను ఆకర్షించేవిధంగా లేవని తప్పుగా అర్థం చేసుకుంటూ, నాకు చదువుపట్ల ఆసక్తి లేదని నాకంటూ నేనే విశ్వసించాను. ఇంకా చెప్పాలంటే, చదువు నాకు నమ్మకాన్ని కలిగించడానికి బదులుగా లేనిపోని భయాన్నే అందించింది.

ఒకవిధంగా చెప్పాలంటే, భయం అనేదే నిజమైన చెఱసాల. ఎటువంటి కొత్త ప్రయత్నాన్ని చేయనీయకుండా అడ్డుకుంటుండేది భయం అయితే, 'వచ్చేదానిని ఒక చూపు చూద్దాం'అనే విధంగా ఆత్మవిశ్వాసాన్ని అందిస్తుండేది విడుదల అనే భావనే.

భారతదేశపు అత్యుత్తమ నాయకునిగా మహాత్మాగాంధీజీ కీర్తించబడటానికి ఒక ముఖ్యమైన కారణం ఉంది. భారతీయులందరూ బానిసత్వం నుంచి విడుదల పొందాలనే లక్ష్యంతో దక్షిణాఫ్రికాలో విజయవంతంగా చేస్తోన్న వకీలు వృత్తిని వదిలేసి మాతృదేశానికి చేరుకున్నారు గాంధీజీ. ఆంగ్లేయులను ఎదిరించి పలు పోరాటాలను చేస్తూ చెఱసాలలో బంధించబడ్డారు. కుల, మతాలపరంగా ఎన్నోవిధాలుగా విడిపోయిన ప్రజలను ఏకం చేసి, అందరి మనస్సులలో స్వతంత్ర భావనలను బలపరిచేందుకు తమ జీవితాన్నే అంకితము చేశారు. వ్యాపారం చేసేందుకు ఇక్కడకు వచ్చిన ఆంగ్లేయులకు, ఇన్నికోట్ల మంది భారతీయులు బానిసలుగా మారడానికి వెనుకనున్న ముఖ్యమైన కారణం, భయం.

తుపాకులతో కాలుస్తారు, చెఱసాలలో బంధించి హింసిస్తారనే భయం వలననే ప్రజలు ఆంగ్లేయులకు లొంగిపోయారు. ముఖ్యంగా చెఱసాలలో బంధించబడతామనే భయం అందరి మనస్సులను ఆందోళనాభరితం చేస్తోందనే విషయాన్ని మహాత్మాగాంధీజీ గమనించారు. పోరాడితే చెఱసాలలో బంధించబడతామేమోననే భయమే ప్రజల ఐక్యతను అడ్డుకుంది. అయితే గాంధీజీ, 'నీ తుపాకులు, దారుణమైన నీ చెఱసాల, నా పోరాట గుణాన్ని ఏమాత్రం అడ్డుకోలేవు'అనే భావనతో ధైర్యంగా పోరాడారు. ఆయనలాగ పలువురు నాయకులు భారతదేశ స్వాతంత్ర్యంకోసం ప్రాణాలనే పణంగా పెట్టి పోరాడారు.

గాంధీజీకి, ఇతర నాయకులకు చాలా ముఖ్యమైన ఒక తేడా ఉంది. నాయకులు చెఱసాల గురించి భయం లేకుండా పోరాడారు. కానీ, ప్రజలు భయపడుతూనే వున్నారు. గాంధీజీ, 'పోరాడుతూ దేశం కోసం చెఱసాలకు వెళదాం. అదొక గొప్ప విషయం'అంటూ ప్రజల మనస్సులను బలపరిచారు. ప్రజల మనస్సులలో భయం తొలగిపోతున్నకొలదీ, ఆంగ్లేయుల చెఱసాలలు నిండిపోయాయి. దేశవ్యాప్తంగా జరుగుతోన్న స్వాతంత్ర్యపోరాటాలను అదుపులో పెట్టలేక ఆంగ్లేయ ప్రభుత్వం తలక్రిందులయ్యింది.

చెఱసాలకు సంబంధించిన భయం బానిసత్వపు జీవితాన్ని అందించగా, ఆ భయాన్ని దూరంగా నెట్టి, పోరాటం చేయగా దేశానికి విడుదల అనేది బహుమతిగా లభించింది. దేశస్వాతంత్ర్యం కోసం ఉద్యమించారని చెప్పడంకంటే, ప్రజల మనస్సులలోని చెఱసాల భయాన్ని తొలగించి, పోరాడే విధంగా ధైర్యాన్ని కలిగించారనేదే గాంధీజీ యొక్క ప్రత్యేకత.

పాఠశాలకు వెళ్ళే చిన్నారికి ఇష్టం లేకపోయినా పాఠశాలలో బంధించబడినట్లుగా అనిపించినప్పటికీ, ఆ చిన్నారి మనస్సు 'పాఠశాల సెలవు' రోజును తలుచుకుంటూ ఉత్సాహభరితమైపోతుంటుంది. తప్పులు చేసి చెఱసాలలో బంధించబడినవారు కూడ ఆ విషయమై వేదనపడుతూ, మంచి ప్రవర్తనతో, చక్కగా పనులను చేస్తూ, త్వరగా విడుదలను పొందేందుకు ఆశిస్తుంటారు. ఏ ఒక్క జీవి అయినప్పటికీ,

తన జీవితంలో విడుదల భావనతో ఉన్నప్పుడే సంతోషంగా ఉండేందుకు కుదురుతుంది. విడుదల పలువిధాలుగా ఉంటుంటుంది. సామాజిక విడుదలను అందుకోకుండా దేశం యొక్క స్వతంత్రం అందరికీ సంతోషాన్నో, అభివృద్ధినో అందించదు.

స్వామి వివేకానందులవారి శిష్యురాలు నివేదిత గారిని కలుసుకునేందుకు ప్రముఖ తమిళకవి భారతీయార్ కొల్‌కతాకు వెళ్ళాడు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో పాటలను వ్రాసిన భారతీయార్‌ను, నివేదిత అమ్మగారు అడిగిన ప్రశ్నే, విడుదల యొక్క పలు విధాలైన లక్షణాలను, దాని యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకునేందుకు కుదిరింది. తనను సంప్రదించేందుకు వచ్చిన భారతీయార్‌తో నివేదిత అమ్మగారు, ''మీ భార్యను పిలుచుకుని రాలేదా?''అన్ని ప్రశ్నించగా, అందుకు భారతీయార్ ''మా సామాజిక పద్ధతి ప్రకారం, స్త్రీలను బయటకు పిలుచుకుని రాకూడదు''అని బదులిచ్చాడు. ఆయన జవాబును విన్న నివేదిత అమ్మగారు, ''మీ భార్యకే స్వతంత్రాన్ని అందించలేని మీరు, భారతదేశ స్వాతంత్ర్యాన్ని ఎలా సాధించగలరు?'' అని ప్రశ్నించింది. స్త్రీ స్వాతంత్ర్యం లేకుండా జన్మభూమికి స్వాతంత్ర్యం లభించినప్పటికీ, ఎటువంటి అర్థం లేదని భారతీయార్ చక్కగా అవగతం చేసుకున్నారు. అప్పటివరకు జన్మభూమి స్వాతంత్ర్యాన్ని గురించిన పాటలనే పాడుతుండే భారతీయార్, నివేదిత అమ్మగారి ప్రశ్నకు తదనంతరం స్త్రీస్వాతంత్ర్యం గురించిన పాటలనే వ్రాసారు.

మనుషుల ప్రతిభాపాటవాలన్నీ సంపూర్ణంగా వ్యక్తమయ్యేందుకు, వారు సంపూర్ణ స్వాతంత్ర్యంతో సంతోషంగా జీవించాలి. 'ఎవరూ ఎవరికంటే ఎక్కువ కాదు; తక్కువ కాదు'అనే అభిప్రాయమే విడుదలకు సంబంధించిన భావన. జీవితాన్ని భయం లేకుండా ఎదుర్కోవాలంటే, విడుదల యొక్క ఆవశ్యకతను ఒక సమూహంగా మనం గ్రహించాలి. ఒక వ్యక్తి యొక్క నిజమైన సంతోషానందాలు, దేశం యొక్క నిజమైన అభివృద్ధి విడుదల భావనే. రానున్న తరం స్వతంత్రంగా జీవించేందుకు పలు విధాలైన పోరాటాలను చేసి, దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన స్వాతంత్ర్య పోరాట వీరులను అందరినీ కృతజ్ఞత భావనతో గుర్తు చేసుకుందాం.

హెచ్చుతగ్గులులేని సమాజాన్ని రూపొందించే సామాజిక విడుదల కోసం మనందరం కలగలసిపోయి కృషి చేద్దాం. అందరికీ స్వాతంత్ర్య దిన శుభాకాంక్షలు!

The Culturepreneur

గురుకృప

సర్వేజనా సుఖినోభవంతు!

కె.ఆర్. నాగరాజన్

వ్యవస్థాపకులు

రామ్‌రాజ్ కాటన్

జీవితంలో ఏది విడుదల ?

ఒక చెరువులో ఒక అందమైన చేప ఉన్నది. దాని ఆకృతి అన్ని రంగులతో కూడిన ఇంద్ర ధనుస్సులాగ ఉంటుంది. మిగతా చేపలు కూడ దాని అందాన్ని చూసి అబ్బురపడుతూ ఉంటాయి. ఆ చేపలన్నీ ''నీలాగ ఇంత అందమైన చేప, ఈ చెరువులోనే లేదు''అని పొగడుతుండేవి.

తత్ఫలితంగా ఆ చేపకు గర్వాతిశయం తలకెక్కింది. 'నా అందానికి నేను ఉండాల్సిన చెరువు ఇది కాదు'అనే భావన ఆ చేప మనస్సులో తలెత్తింది. 'నా అందాన్ని చూసి మనుషులు ఆనందిస్తే బాగుంటుంది. నేను ఈ మురికి చెరువులో ఉంటూ సమయాన్ని వృథా చేస్తున్నాను. ఈ చెరువులోనే తిరుగాడుతూ, దొరికిన ఆహారాన్ని తింటూ జీవించడమనేది, ఒక జీవితమా?' అంటూ తనలో తాను గొణుక్కోవడం మొదలుపెట్టింది.

ఒకరోజు ఆ చెరువులోని చేపలను పట్టేందుకు కొంతమంది వలలను విసిరేయసాగారు. చెరువులోనున్న చేపలు, రానున్న ప్రమాదాన్ని గ్రహించి, వేరే దిశవైపుకు వెళ్ళసాగాయి. అప్పుడు ఈ రంగుల చేప, విషయమేమిటని అడిగింది. అప్పుడు కొన్ని చేపలు, ''మనుషులు మనలను పట్టుకునేందుకు వలలను విసురుతున్నారు. ఆ వలలలో చిక్కుకుపోతే ప్రాణానికే ప్రమాదం. అందుకే తప్పించుకో'' అంటూ హెచ్చరించాయి. అయితే వాటి మాటలను పట్టించుకోని ఆ రంగులచేప, 'నేను ఆ వలలో చిక్కుకుని, ఇక్కడ్నుంచి విడుదలను పొందబోతున్నాను'అని భావిస్తూ, తనంతటకు తనే వెళ్ళి వలలో చిక్కుకుపోయింది. చేపలను పట్టుకున్నవారు, ఈ చేప అందాన్ని చూసి ఆశ్చర్యంలో మునిగిపోతుండగా, అటువైపు వచ్చిన ఒక వ్యక్తి, మంచి ధరను చెల్లించి దానిని కొనుక్కున్నాడు.

ఆ చెరువు ప్రక్కనే అతని ఇల్లు. ఒక అందమైన గాజుతొట్టెలో ఆ రంగుల చేపను పెంచసాగాడు. కొత్త గాజుతొట్టె, రకరకాల తిండి, తీయనైన వాతావరణం, రోజురోజుకీ కొంతమంది ఆ రంగుల చేపను చూసేందుకు వస్తుండటాన్ని చూసిన ఆ చేపకు సంతోషం. ఆవిధంగా కొన్ని రోజులు దొర్లిపోయాయి. ఆ తరువాత ఆ చేపను ఏ ఒక్కరూ సరిగ్గా పట్టించుకోవడం మానేశారు. ఆ చిన్నతొట్టెలో ఒంటరిగా తిరుగాడుతుండటం ఆ చేపకు విరక్తిగా అనిపించింది. ఆహారం కూడ తగిన సమయానికి అందివ్వడం లేదు. కొన్నిసార్లు అశుభ్రమైననీటితో ఊపిరి పీల్చుకోవడం కష్టంగా అనిపించసాగింది.

చెరువు నుంచి విడుదల పొందాలని భావించి, చివరకు ఈ గాజుతొట్టెలో బందీగా మారిపోవడాన్ని తలుచుకుంటూ ఆ రంగులచేప కన్నీటిపర్యంతమైపోయింది. ఒకరోజు తొట్టెలోని నీరు మరీ అశుభ్రంగా మారిపోవడముతో, సరిగ్గా శ్వాస తీసుకోలేక మూర్ఛపోయింది. కాసేపటి తరువాత, ఆ దృశ్యాన్ని చూసిన ఆ ఇంటి యజమాని, ఆ చేప చనిపోయిందని భావించి, దానిని తీసుకెళ్ళి చెరువులోకి విసిరేశాడు. కాసేపట్లో ఆ చేప మూర్ఛనుండి బయటపడింది. ఆలోపు దానిని చుట్టుముట్టిన చేపలన్నీ, తన క్షేమసమాచారాన్ని గురించి ప్రశ్నించాయి. తను విడుదల పొందిన విషయాన్ని ఆ చేపలతో పంచుకుంటూ, ఆనందభాష్పాలను కురిపించింది ఆ రంగుల చేప.

ఎక్కువమంది ఈవిధముగానే ఉంటూవుంటారు... ఎందులో బంధించబడుతున్నాము, ఏది నిజమైన విడుదల అనే విషయం వారికి అర్థం కావడం లేదు. ఒక పసికందు గర్భసంచి నుంచి ప్రసవం ద్వారా బయటపడటమే విడుదల అని అనుకుంటుంటుంది. పుట్టిన చిన్నారికి, ఏ ఒక్కరి సాయం లేకుండా నడవడాన్ని ప్రారంభించడమే విడుదలగా అనిపించవచ్చు. నడవడం మొదలుపెట్టిన చిన్నారికి, ఇంట్లోనుంచి బయటకు వెళ్ళడమే విడుదలగా అనిపించవచ్చు. అందుకోసమే తను పాఠశాలకు వెళ్ళేందుకు ఇష్టపడవచ్చు. పాఠశాలకు వెళ్ళిన తరువాత తరగతి గదిలో ఉండవలసిరావడం దండనగా అనిపించవచ్చు. విద్యార్థిప్రాయమంతా 'చదువును ముగించి, ఉద్యోగానికి వెళ్ళడమే విడుదల'గా అనిపించవచ్చు. ఉద్యోగంలో చేరిన తదనంతరం, ప్రతిరోజూ కార్యాలయానికి వెళ్ళి రావడమనేది దండనగా అనిపించవచ్చు. చివరకు ఈ జీవితాన్నుంచి బయటపడటమే విడుదలగా అనిపించవచ్చు. పదవీ విరమణ పొందడం విడుదల అనే సంతోషం కూడ ఎక్కువ రోజులపాటు ఉండదు. ఏమీ చేయకుండా, ఉండటం దండనగా అనిపించవచ్చు.

స్వతంత్ర జీవితం అనేది 'మనం కోరుకునే దేనినైనా, ఎటువంటి నిబంధనలు లేకుండా చేయడం'అని పలువురు అవగతం చేసుకుంటున్నారు. నిబంధనలు, నియమాలు మరియు చట్టాలు అన్నింటినీ, వీరు తమ స్వతంత్రాన్ని కాజేస్తున్న చెఱసాలగా భావిస్తుంటారు. అందరూ ఎటువంటి కట్టుబాట్లు లేకుండా ఉండాలనుకుంటే, సందిగ్ధతే మిగులుతుంటుంది. నాలుగు రహదారులు కలిసే కూడలిలో 'నేను అనుకున్న దిశలో, అనుకున్న వేగంతో వెళ్ళడమే స్వతంత్రం'అని భావించి, ఒక్కొక్కరూ తమ వాహనాల వేగాన్ని పెంచినట్లయితే, అందరూ ట్రాఫిక్ జామ్‌లో ఇరుక్కుపోయి అవస్థలు పడవలసివస్తుంటుంది.

కాబట్టి, స్వతంత్రాన్ని ఈవిధంగా భావించవచ్చు...నేను కోరుకునే ఏ పని అయినప్పటికీ, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించనివిధంగా ఉన్నప్పుడే నిజమైన స్వతంత్ర జీవితం. 'నీ స్వతంత్రం అనేది ఎదుటివారి ముక్కుకొన వరకు'అంటూ ఒక నానుడి ఉంది. అతని ముక్కు కొనను తాకినట్లయితే, అతని స్వతంత్రంలో మనం తలదూర్చుతున్నట్లుగా అర్థం. చెప్పాలంటే, ఇతరుల స్వతంత్రానికి భంగం కలిగించని స్థాయికి, ఒకరి స్వతంత్రం ఉండాలి. ఎవరికీ శారీరకంగా, మానసికంగా ఎటువంటి గాయాలను ఏర్పరచని విషయమే స్వతంత్రంగా భావించబడుతుంది.

అదేవిధంగా, మనం కూడ మానసికంగా, శారీరకంగా బాధింపుకు లోనవకుండా జీవించడమే నిజమైన విడుదల జీవితం. ఒకరికి వంకాయకూర తింటే శరీరంలో అలెర్జీ ఎదురవుతుంటుంది. స్నేహితుని ఇంటికి విందుకు వెళ్ళినప్పుడు అదే కూర. స్నేహితుని కుటుంబం వేదన పడకూడదని ఆ కూరను తినినట్లయితే అతని పరిస్థితి ఏమిటి? దానికి బదులుగా తన శారీరక స్థితిని గురించి స్నేహితుని కుటుంబానికి వివరించి చెప్పి, తప్పుకున్నట్లయితే ఎవ్వరికీ సమస్య ఉండదు.

మనుషులందరూ వారు చేస్తోన్న ఒక్కొక్క పనికి బాధ్యత వహించవలసివుంటుంది. సమాజంతో కలసిపోయి జీవిస్తున్నప్పుడు, కొన్నికొన్ని పట్టువిడుపులు, అనుసరించడాలు అత్యంతావశ్యకం. 'నాకు ఎవ్వరిని గురించి కలత లేదు. నా పనులను చూసి ఎవరి మనస్సైనా గాయపడినట్లయితే నేను ఏమాత్రం పట్టించుకోను. నేను కోరుకున్నట్లుగా స్వతంత్రంగా జీవిస్తాను'అంటూ ఉంటుండేవారికి ఎట్టి పరిస్థితులలో ప్రియమైన బంధుమిత్రులు అనేవారే లభించరు.

అధికారం, వసతిసౌకర్యాలు ఉన్నందువలన ఇతరుల స్వతంత్రాన్ని అపహరించే పనిలో దిగడమనేది తగదు. తప్పనిసరి పరిస్థితులలో ప్రేమాభిమానాలను, గౌరవ మర్యాదలను సంపాయించుకోవచ్చు. కానీ, అదొక కాగితపు పువ్వులాగ ఏదో ఒక రోజు ఎగిరిపోతుంటుంది. ఎవరి నెత్తిపైన మనం ఎలాంటి విషయాన్ని బలవంతంగా పెట్టకుండా జీవించడం సాధ్యమైనప్పుడు, అదే ఉన్నతమైన జీవితం. •

ఇదే విడుదలకు సంబంధించిన భావన!

- విడుదల అనేది ఒక అవకాశం. మనం సరేనని నమ్ముతుండే ఒక విషయాన్ని చేసేందుకు లభిస్తోన్న అవకాశం.
- విడుదల అనేది ఒక నమ్మకం. మనం సరైన అవకాశాలనే ఎంపిక చేస్తున్నామంటూ మన మనస్సులో జ్ఞానసంపద ఏర్పరుస్తుండే నమ్మకం.
- విడుదల అనేది ఒక శక్తి. మనం ఎంపిక చేసుకుంటున్న అవకాశాల ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు లభిస్తోన్న అవకాశం.
- విడుదల అనేది బాధ్యత. మనం చేస్తుండే పనులను, సందిగ్ధతతో చేయకుండా వదిలేస్తుండే అన్ని పనులకు బాధ్యత వహించడం. ఆ విషయమై వేరే ఎవ్వరిపైన నిందారోపణ చేయకుండా వాటి ఫలితాలకు సంబంధించి బాధ్యత వహించడం.
- విడుదల అనేది సౌకర్యం. మనం నమ్మిన ఒక విషయాన్ని చేసి ముగించగల శక్తియుక్తులు మనలో ఉన్నాయనే విషయాన్ని అవగతం చేసుకున్నప్పుడు లభిస్తుండే సౌకర్యం.
- విడుదల అనేది ఒక విధమైన భయం. మనం తీసుకునే నిర్ణయాల వలన పలువురి జీవితాలు బాధింపుకు లోనవుతాయనే విషయాన్ని గ్రహించడం వలన ఏర్పడుతుండే భయం. అదే మంచి నిర్ణయాలకు సాయపడుతుంటుంది.
- విడుదల అనేది ఒకవిధంగా మానసిక ఒత్తిడి. మనపై ఎన్ని బాధ్యతలు పెట్టబడినాయనే విషయాన్ని అవగతం చేసుకున్నప్పుడు ఎదురవుతుండే ఒత్తిడి. మన భవిష్యత్తును తీర్మానించగల శక్తి, మనలోనే ఉన్నదనే విషయాన్ని గ్రహించినప్పుడు ఎదురవుతుండే మానసిక ఒత్తిడి.

ఈ విధంగా విడుదలకు సంబంధించిన భావనలను మనం చక్కగా అర్థం చేసుకోవాలి.

జ్ఞానసంపద యొక్క విడుదల

మనం చేయలేని పనులను వేరెవ్వరూ చేయలేరని భావిస్తున్నప్పుడు, జ్ఞానసంపద బందీ చేయబడుతుంటుంది. మన తెలివితేటలకు, శక్తియుక్తులకు అందని విషయాలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. తెలివితేటలకు విడుదల కల్పించినప్పుడే అవి మన వశమవుతుంటాయి.

300 సంవత్సరాలకు ముందు జీవించిన మనుషులను రేడియో గురించి అడిగివున్నట్లయితే ఘొల్లుమని నవ్వివుంటారు. 200 సంవత్సరాలకు ముందు జీవించిన మనుషులను విమానం గురించి అడిగినట్లయితే,

స్వాతంత్ర్యం కట్టుబాట్లు!

తనను కట్టిపడేసిన తాడును వదిలేసినప్పుడే, దూడ తన తల్లివైపుకు పరుగులు పెడుతుంటుంది. ఆవిధంగా కట్టుబాట్లు నుంచి బయటపడటమే నిజమైన స్వతంత్రం అని అనుకుంటున్నాము. నిజం చెప్పాలంటే, కొన్ని కట్టుబాట్ల మధ్య పుట్టడమే నిజమైన స్వతంత్రం. ఈ విషయమై కొన్ని ఉదాహరణలను చెప్పవచ్చు...

మన శ్వాస మన అదుపులో ఉండటం వలననే ఎక్కువకాలంపాటు ఆరోగ్యవంతంగా జీవించేందుకు తగిన స్వతంత్రం లభిస్తోంది. మన ఖర్చులపై మన నియంత్రణ ఉన్నప్పుడే, డబ్బులకు సంబంధించిన ఇబ్బందులు లేకుండా ప్రశాంతముగా జీవించేందుకు కుదురుతోంది. ఆలోచనలు, మన యొక్క అదుపులో ఉన్నప్పుడే, మానసిక ప్రశాంతతతో జీవించేందుకు కుదురుతుంది. పలు ఆశలు మన అదుపాజ్ఞలలో ఉన్నట్లయితే, ప్రశాంతముగా జీవించేందుకు కుదురుతుంది.

పకపకమని నవ్వివుంటారు. 100 సంవత్స రాలకు ముందు జీవించిన వ్యక్తులకు చరవాణి పరికరాన్నిగురించి చెప్పివున్నట్లయితే, హేళనగా నవ్వివుంటారు. నేడు మన ముందున్న ఎన్నెన్నో వైజ్ఞానిక అద్భుతాలు, ఒకానొక కాలంలో మనుషులు ఊహించేందుకు కూడ కుదరని విషయాలు. అదేవిధంగా నేటికాలంలో మనం ఊహించలేని ఎన్నెన్నో అద్భుత విషయాలు భవిష్యత్తులో సర్వసాధారణంగా ఉపయోగించబడుతుండవచ్చు. 'మనవల్లకుదరదు' అనిభావించడం, 'అదివేరెవ్వరికీ సాధ్యం కాదు' అని ఆలోచించడం తెలివితేటల లోపంగా ఉంటుంటుంది. తెలివితేటలకు విడుదలను కల్పించి, ఆలోచనలు విస్తరించేవిధంగా చేద్దాము.

స్వతంత్రమే స్వర్గం!

'స్వతంత్రం' అనే పదమే అందరికీ ప్రాణాధారం. ఏమంతగా గాలి ప్రసరణలేని గదిలో కొన్ని గంటలపాటు ఉండిపోయి, ఆ తదనంతరం బయటకు వచ్చినప్పుడు, బహిరంగ ప్రదేశంలో నిలబడి దీర్ఘశ్వాసను పీల్చుకుని వదులుతుంటాము. ఆ తరుణంలోనే 'స్వతంత్రం' యొక్క సంపూర్ణ అర్థాన్ని మనం అవగతం చేసుకునేందుకు కుదురుతుంటుంది. 'ప్రాణాన్ని పణంగా పెట్టి అయినా సరే, స్వతంత్రంగా జీవించాలి' అంటూ మనం అనుకోవడానికి వెనుక కొన్ని కారణాలు లేకపోలేదు. 'స్వర్గంలో బానిసలాగా ఉన్నాను' అన్నట్లయితే, అది శుద్ధ అబద్ధం. పక్షి అంటే ఎగరాలి. తమ గూటిలోనే బంధించబడినప్పటికీ, అది పక్షులకు చెఱసాలే. బానిసలుగా బంధించబడిన చోటు, స్వర్గం కాదు. ఎక్కడైతే స్వతంత్రంగా ఉండేందుకు కుదురుతుందో, అదే నిజమైన స్వర్గం. ప్రతి జీవి ఆవిధమైన స్వంతంత్రాన్నే కోరుకుంటూ, ఆ విధముగా జీవించేందుకు తగిన ప్రయత్నాలను చేయడం జరుగుతుంది.

ఆప్యాయతతో ప్రాణం పోసుకునే స్వతంత్రం!

స్వతంత్రాన్ని ఏ ఒక్కరూ తీర్మానించేందుకు కుదరదు. అదొక సమిష్టి ప్రార్థన. అందరూ కలగలసిపోయి కార్యనిర్వహణ చేయాలి. స్వతంత్రం అనేది అందించడంలో, స్వీకరించడంలో వెల్లువెత్తి ప్రవహిస్తుండే ప్రేమాభిమానాలతో కూడిన నది. చీకటిని పారద్రోలి సంతోషానందాల వెలుగును సర్వత్రా వ్యాపించేవిధంగా చేస్తుండే దీపజ్వాల స్వతంత్రం. అందుకే ఒక్కొక్క మనిషికి స్వతంత్రం ప్రాణాధారంగా ఉంటోంది. ఇల్లు అయినప్పటికీ, దేశం అయినప్పటికీ అధికారం ద్వారా కాదు., ఆప్యాయతానురాగాల వలననే స్వతంత్రం ఊపిరి పోసుకుంటోంది అనే విషయాన్ని మనస్సులో పదిలపరుచుకోవాలి. ఆవిధంగా స్వతంత్రాన్ని పరిపూర్ణంగా ఆనందించవచ్చు.

స్వతంత్రం యొక్క హద్దు!

అన్నింటికీ ఒక హద్దు ఉన్నట్లుగా స్వతంత్రానికి ఒక హద్దు ఉంటుంది. నిబంధనలు లేని స్వతంత్రం అంటూ ఏది లేదు. ఆ దేవునికి కూడ అటువంటి వరం లభించలేదు. అది ప్రమాదకరమైనది కూడ! ఉప్పెన ఎగిసిపడుతూ ప్రవహిస్తూ భయపెడుతుంటుంది. దాని యొక్క వేగం పలు సమయాలలో నష్టాన్ని కలిగిస్తుంటుంది. హద్దులులేని స్వతంత్రం ఇటువంటిదే! చక్కగా ప్రవహిస్తోన్న నదే, అందరికీ మంచిని చేస్తుంటుంది. రెండు ఒడ్డుల మధ్య ప్రవహిస్తుండే నది వంటిదే, హద్దులకు లోబడిన స్వతంత్రం. మనం పాటిస్తుండే నియమాలు, చట్టాలు, కట్టుబాట్లు అంటూ అన్నీ మనుషులు రూపొందించినవే. సామాజిక భద్రతకోసం వాటిని రూపొందించారు. అందరూ వాటిని పద్ధతి ప్రకారం పాటించినప్పుడే, ఈ ప్రపంచం ప్రశాంతంగా ఉంటుంది. నేరాలు మాయమైపోతుంటాయి. అందరికీ న్యాయం లభిస్తుంది.



జీవిత సహచరికి కావాలి స్వతంత్రం!

పెళ్ళి అయ్యేంతవరకు ఒక పురుషుడు తన జీవితములో స్వతంత్రంగా ఉండివుంటాడు. ఒక మహిళ కూడ అదేవిధంగా ఉండివుండొచ్చని ఊహించుకుంటుంటాము. ఇద్దరికీ పెళ్ళి జరుగుతుంది. ఇక్కడ మొట్టమొదటగా ఒకరి స్వతంత్రంలో ఇంకొకరు అడ్డుపడుతుండే సంభవం అత్యంత ప్రాధాన్యతను పొందుతుంటుంది.

గమనించండి, మొట్టమొదటగా స్వతంత్రానికి అడ్డుపడిన ఆ సంభవం చాలా చాలా ముఖ్యత్వాన్ని పొందుతుంటుంది. ఖచ్చితంగా ఒకరికొకరు అడ్డుపడటం జరుగుతుంటుంది. దంపతుల మధ్య సమస్యలు, పలు సమయాలలో అందువల్లనే ఏర్పడుతుంటాయి. అయితే, సదరు మొదటి సంభవంలో మరీ సమస్యాత్మకంగా ఏ ఒక్కటీ జరుగకుండా చూసుకోవడమనేది ఇద్దరి బాధ్యత.

ఉదాహరణకు భర్త రచయిత అయినట్లయితే, ఆయన కోరుకున్న పుస్తకాలను కొనుక్కోవాలి. అనుకున్నప్పుడు చలనచిత్రాలను చూడగలగాలి. ఆ విషయమై భార్య ఏమైనా లోపాన్ని చెప్పినట్లయితే, కోపావేశాలతో రగిలిపోతుంటాడు. ఈవిధంగా అతను ఇష్టపడుతుండే ఒక విషయంలో తలదూర్చినట్లయితే, అతను వదనం కోపముతో ఎర్రబడిపోతుంటుంది.

అతనికి పెళ్ళయిన కొత్తలో 'ఈ విషయమై భార్య ఏమైనా చెబుతుందా?'అని ఎదురుచూస్తుంటాడు. ఒకవేళ భార్య ఏమీ చెప్పక పోయినట్లయితే, 'సరే, మన స్వతంత్రానికి సమస్యే లేదు'అనుకుంటూ ప్రశాంతతను పొందడం జరుగుతుంటుంది. ఆ తరువాత భార్య ఏమి మాట్లాడినప్పటికీ, ఆ విషయాలను పట్టించుకోవడమనేది జరుగదు.

ఒక యువజంటకు పెళ్ళి జరిగిన రెండు నెలలలో, భార్య యొక్క అన్న కుమారునికి పుట్టినరోజు వచ్చింది. ''నాలుగువేల రూపాయలు ఖరీదు చేసే ఒక బహుమతిని అందించుదాం''అని చెప్పింది. అతను దాదాపు లక్ష రూపాయల జీతాన్ని పొందేటటువంటి మంచి ఉద్యోగంలో ఉన్నాడు. అయితే ఆ పిల్లాడికి ఇంత ఖరీదైన బహుమతి ఎందుకు? అనే భావన అతని మనస్సులో తలెత్తింది. ''అంతగా ఖర్చు చేయాలా? పుట్టినరోజుకు అంత ఖర్చు పెట్టడం అవసరమా?''అని అతను అడగ్గా, ఆమెకు కోపం నషాళానికి అంటింది. దానికి తగిన జవాబును చెప్పలేకపోయినప్పటికీ, ఆమె వదనంలో అది ప్రతిఫలించింది.

పెళ్ళయిన తరువాత తన స్వతంత్రానికి మొదటి దెబ్బ అని ఎవరికైనా అనిపిస్తుంటుంది. అందువలన ఆందోళనతో అందుకు తగిన జవాబును చెప్పడం జరుగుతుంటుంది.

'పెళ్ళయిన వెంటనే గట్టిగా పట్టుకోవాలి'అంటూ పలువురు తప్పుడు సలహాలను ఇస్తుంటారు. అలాగ పట్టుకుంటే, అక్కడ లేని పోని సమస్యలే మొదలవుతుంటాయి. పురుషులలో చాలామందికి తమ భార్యలను ఆవిధముగా పట్టుకుని, తమ ఇష్టప్రకారం ప్రవర్తించే విధంగా చేయడం అత్యంత ఇష్టంగా ఉంటుంటుంది. అయితే అక్కడ ప్రేమాభిమానాలు కనుమరుగైపోతుంటాయి.

ఇంకొక ఉదాహరణ... ఒక యువతికి పెండ్లి చేయాలని మాట్లాడు తున్నారు. ఆమె పైచదువును చదువుకోవాలని చెప్పింది. వెంటనే వరుడు, అతని తల్లిదండ్రులు అంటూ అందరూ ''నీ చదువుకు మేము అడ్డుపడము''అని చెప్పడంతో, పెండ్లి జరిగింది.

అడ్మిషన్ సమయంలో ఆ మహిళ కళాశాలకు వెళ్ళి అప్లికేషన్‌ను తీసుకుని వచ్చింది. ఆమె ఇంట్లోకి వస్తున్నప్పుడే అత్త, ఆడబిడ్డ అడ్డ దిడ్డంగా మాట్లాడసాగారు. కాసేపటి తరువాత మామ కూడ వచ్చి వాళ్ళతోపాటు చేరడంతో ఆ మాటలవర్షం మరింతగా పెరిగింది. చివ రకు, 'పెళ్ళయిన తరువాత ఒక గృహిణికి అందం, పిల్లలను కని, ఇంటి పనులను చూసుకోవడమే'అంటూ సలహాలను కురిపించారు. తన భర్త కూడ నోరు మెదపలేదు.

ఆ తరువాత, ఆ మహిళ మంచి గృహిణిగా విధులను నిర్వహిం చింది. మనస్సులో విరక్తి భావనతోనే జీవితాన్ని కొనసాగించింది.

దాంపత్యబంధంలో ఈవిధమైన పగుళ్ళు ఏర్పడుతుండటం అత్యంత ప్రమాదకరం. మెల్లమెల్లగా వారు కుంచించుకుపోతుంటారు. 'నేను ఈవిధముగా వేదన చెందుతున్నాను'అంటూ మనస్సులోని వ్యథలను సహచరితో పంచుకోలేకపోతున్నప్పుడు, మనస్సులో అదొక భారంగా మారిపోతుంది. ఖచ్చితంగా దాంపత్యజీవితంలో ఇదొక సమస్యగా మారిపోతుంటుంది.

ఈవిధంగా దంపతులలో, ఒకరి స్వతంత్రాన్ని ఇంకొకరు అడ్డు కోవడాన్ని గురించిన అవగాహన ఉండాలి. కొన్ని సందర్భాలలో



కొన్ని కొన్ని విషయాలు అడ్డుపడుతుంటాయి. ఆ విషయంలో కూడ దంపతులు తగిన అప్రమత్తతతో ఉండాలి. ఉదాహరణకు భార్యకు - తల్లికి మధ్య గొడవ మొదలైనప్పుడు పురుషుడు అత్యంత చాక చక్యంతో దానిని పరిష్కరించాలి. 'మా అబ్బాయి నన్ను పట్టించు కోవడం లేదే?'అనే భావన తల్లి మనస్సులో తలెత్తకూడదు. 'తల్లీ కొడుకు ఒకేవిధం. ఈ ఇంట్లో నాకంటూ ఎవ్వరూ లేరు. నేను ఒంటరి పక్షిని'అనే విరక్తి భావన భార్య మనస్సులో తలెత్తకూడదు. ఒకరి నొకరు దూషించుకోవడం తప్పు. మాటలతో ఏ ఒక్కరి మనస్సును గాయపరుచకూడదు. పురుషులు ఈ సమస్యను అర్థం చేసుకునేం దుకు, ఒక పురుషుడు మామగారింటికి వెళ్ళి, వారు చెప్పిన పనులను చేస్తున్నప్పుడు, అక్కడ అతని భార్య న్యాయబద్ధంగా మాట్లాడుతున్నా నంటూ, అతడిని తిడుతోన్న తండ్రికి సపోర్ట్ చేస్తూ, ఆమె కూడ తిట్టడం మొదలుపెడితే ఎలాగ ఉంటుందనేది ఒక్కసారి ఆలోచించి చూడండి.

పురుషులు కూడ ఇంటిపనులలో పాలుపంచుకోవడమనేది నేటి కాలంలో తప్పనిసరిగా మారిపోయింది. అదేవిధంగా ఇంకొక ముఖ్య మైన విషయం, తను చేయాల్సిన పనులను భార్య నెత్తిపై పెట్టి అధి కారం చెలాయించకూడదు. ఎప్పుడైనా తండ్రి 'మంచినీళ్ళు'అని అడిగినప్పుడు, వెంటనే పురుషుడు, తన తండ్రికి మంచినీళ్ళను అందివ్వాలి. ఆ పనిని, ఇతర పనులలో బిజీగానున్న తన భార్య నెత్తిపై పెట్టకూడదు.

అదేవిధంగా పిల్లలను గర్భంలో మోస్తూ, ప్రసవించే సందర్భా లలో ఒక మహిళ యొక్క స్వతంత్రం అధికంగా బాధింపుకు లోనవు తుంటుంది. పిల్లల పెంపకంలో పురుషుడు సాధ్యమైనంతవరకు పాలుపంచుకోవాలి. 'నీ స్వతంత్రాన్ని నేను గౌరవిస్తున్నాను. అందు కోసమే సాయపడుతున్నాను'అంటూ ఇద్దరూ అప్పుడప్పుడు సహ చరి అవగతం చేసుకునేవిధంగా ప్రవర్తించాలి.

పెళ్ళయిన తరువాత ప్రప్రథమంగా తన జీవిత సహచరి విషయ ములో తలదూర్చాల్సిన పరిస్థితులు ఎదురైనప్పుడో, లేకపోతే స్వతం త్రంలో కుటుంబ పరిస్థితులు అడ్డుపడినప్పుడో, ఏ ఒక్కరి మనస్సును గాయపరిచేవిధంగా ఆ సమస్య మారిపోకూడదు. ఆవిధంగా ఏ ఒక్కటీ జరుగకుండా తగిన జాగ్రత్తలను పాటించినప్పుడే, కుటుంబ జీవితంలో సంతోషానందాలను కోల్పోకుండా, అన్యోన్యంగా జీవిం చేందుకు కుదురుతుంది.

పరస్పర అవగాహనను కలిగివుండటం, ఒకరి భావనను ఒకరు గౌరవించడమనేది కుటుంబ జీవితానికి సంబంధించిన ప్రధాన లక్ష ణాలు. ప్రేమాభిమానాలను పంచుకునే జీవిత సహచరి లభించడం అనేది గొప్ప అదృష్టం. లభించిన మంచి జీవితాన్ని కోల్పోకుండా దక్కించుకోవడం అత్యంతావశ్యకం.

'స్వతంత్రం అనేది ప్రేమాభిమానాలకంటే ఉన్నతమైనది'అని అర్థం చేసుకుంటే చాలు, కుటుంబ జీవితం సంతోషానందాలతో నిండిపోతుంటుంది. ●

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం!

అమెరికా దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తదనంతరం, అందరికీ ఓటు హక్కు లభించేందుకు 150 సంవత్సరాల కాలం పట్టింది. పలు దేశాల చరిత్రలు ఈవిధంగానే ఉన్నాయి! స్వతంత్ర భారతదేశంలో జరిగిన మొదటి ఎన్నికలలో అందరికీ ఓటు హక్కు లభించింది. పాకిస్తాన్ పలుమార్లు సైన్యం పిడికిలిలో ఇరుక్కుపోయింది. చైనాదేశం ఒకే పార్టీ అదుపాజ్ఞలలో ఉంటోంది. భారతదేశం, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా విలసిల్లుతోంది.

స్వతంత్ర భారతదేశపు సాధనలు!

1974 వ సంవత్సరంలో అణుబాంబు పరీక్ష జరిపి, ప్రపంచంలోని ఐదు అణ్వాయుధ దేశాల పట్టికలో భారతదేశం పేరు చేర్చబడింది. అణుశక్తితో పని చేస్తుండే జలాంతర్గాములను (సబ్ మెరైన్స్) సొంతంగా తయారుచేస్తుండే అతి తక్కువ దేశాలలో భారతదేశం కూడ ఒకటి. అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ మొదలైన అగ్రరాజ్యాలలాగానే, విమానాలతో కూడిన యుద్ధ విమానాలను ఉత్పత్తి చేయగల ప్రతిభతో కూడిన దేశంలాగ భారతదేశం అభివృద్ధి చెందింది. సదరు ఐదు దేశాలతోపాటు మిసైల్స్ బలాన్ని కలిగిన ఆరవ దేశంగా భారతదేశం పైకెదిగింది. మనదేశం రూపొందించిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ మిసైల్ ఒక గంటకు 3,675 కిలోమీటర్ల దూరం పయనించగల శక్తిని కలిగివుంటుంది. ఆకాశంలో తిరుగుతూ మనపై గూఢచర్యలను జరుపుతుండే శాటిలైట్లను మిసైల్స్‌తో ధ్వంసం చేయగల శక్తిని భారతదేశం కలిగివున్నది.

అధికతరమైన శక్తిగల దేశం!

1991 వ సంవత్సరంలో భారతప్రభుత్వం ఆర్థిక సరళీకరణకు అనుమతించింది. ఆ తదనంతరం దేశం యొక్క ఆర్థికాభివృద్ధి వేగాన్ని పుంజుకుంది. ప్రస్తుతం భారతదేశం ప్రపంచంలోని ఐదవ ఆర్థికశక్తిగా ఎదిగింది. ప్రపంచంలో అత్యంత వేగంగా ముంబై స్టాక్‌మార్కెట్‌లో వ్యాపారం జరుగుతుంటుంది.

చైనా, జపాన్, స్విట్జర్లాండ్, రష్యాలకు తరువాత అమెరికన్ డాలర్స్‌తో అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని కలిగిన ఐదవదేశం, భారతదేశం. ఇటీవల

అంతరిక్షానికి చేరుకున్న భారతదేశం!

భారతదేశం యొక్క మొదటి రాకెట్‌ను ఒక పాతసైకిలు వెనుక సీటుపై పెట్టి తీసుకెళ్ళి అంతరిక్షంలోకి పంపించారు. ప్రాథమిక సౌకర్యాలే లేని స్థితిలో మన అంతరిక్ష ప్రయోగాలు జరుగుతుండేవి. ఇవాళ అంతరిక్షానికి చేరుకున్న టాప్ ఐదు దేశాలలో భారతదేశం కూడ ఒకటి.

చంద్రయాన్ 1 అంతరిక్ష నౌకను 2008 లో చంద్రునిపైకి విజయవంతంగా పంపించింది భారతదేశం. దీని ద్వారానే చంద్రునిపై నీరు ఉన్న విషయాన్ని కనిపెట్టడం జరిగింది. 2013 వ సంవత్సరంలో భారతదేశం, అంగారక గ్రహంపైకి మంగళ్‌యాన్ అంతరిక్ష నౌకను పంపించింది. అమెరికా, రష్యా, ఐరోపా అంతరిక్ష పరిశోధన సంస్థ తరువాత అంగారక గ్రహంపైకి చేరుకున్న నాలుగవ దేశం అనే సాధనను చేసింది భారతదేశం. వీటిలో ప్రథమ ప్రయత్నంలోనే విజయాన్ని సాధించిన దేశం, భారతదేశం!

ప్రపంచవ్యాప్త సాధనగా ఒకే రాకెట్‌లో 104 శాటిలైట్స్‌ను అంతరిక్షంలోకి తీసుకెళ్ళి వాటిని తగిన కక్ష్యలలో పెట్టింది భారతదేశం. అలాగే భారతదేశం ప్రయోగించిన చంద్రయాన్ - 3 అనేది చంద్రుని దక్షిణధృవంపైకి చేరుకున్న మొట్టమొదటి అంతరిక్ష నౌక.

నిర్మాణరంగం సాధనలు!

ముంబైలో బాంద్రా మరియు వోర్లీ ప్రాంతాలను అనుసంధానించేందుకు సముద్రంపై వంతెన నిర్మించబడి, రహదారిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రపంచంలోనే చాలా అందమైన సముద్రపు వంతెన అది. ఆ వంతెనను నిర్మించేందుకు ఉపయోగించిన ఇనుప కమ్మీలను ఒకదానికొకటి బిగించినట్లయితే, ఈ భూమినే ఒక చుట్టు చుట్టుకుని రావచ్చు. హిమాలయాలలో ద్రాస్ మరియు సురు నదులకు మధ్య ప్రపంచంలోనే ఎత్తైన ప్రాంతంలోని బెయిలీ వంతెనను భారతీయ సైనికదళం నిర్మించింది. లడఖ్ ప్రాంతంలో, సముద్రమట్టానికి 19,300 అడుగుల ఎత్తులోనున్న రహదారి, ప్రపంచంలో అత్యంత ఎత్తైన ప్రాంతంలో వాహనాలు పయనిస్తుండే రహదారి. ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్ల ఎత్తులో నున్న చెనాబ్ వంతెన, ప్రపంచంలో అత్యంత ఎత్తులోనున్న రైలు వంతెన. చెనాబ్ నదికి 1,178 అడుగుల ఎత్తులో ఈ వంతెన ఉంది.

సంవత్సరాలలో ప్రపంచ సంస్థలలో భారతదేశంయొక్క గౌరవమర్యాదలు మరింత బలపడుతున్నాయి. ప్రస్తుత కాలంలో భారతదేశ అభిప్రాయాలను ఈ ప్రపంచం శ్రద్ధగా వింటోంది. పలు దేశాలతో రూపాయలతోనే వర్తకం చేసే స్థాయికి మనదేశం అభివృద్ధి చెందింది.

గౌరవనీయమైన సైన్యం!

తూర్పు పాకిస్తాన్‌లో ప్రభుత్వపరమైన విధ్వంసకాండ జరుగుతున్నప్పుడు, భారతదేశం కల్పించుకుని ఆ ప్రజల స్వతంత్రంకోసం సాయపడింది. బంగ్లాదేశ్ అనే దేశం రూపొందేందుకు కారణకర్తగా ఉన్నది. ఆ విషయమై జరిగిన భారతదేశం - పాకిస్తాన్ యుద్ధంలో 80 వేలమంది పాకిస్తాన్ సైనికులు భారతసైనిక దళానికి లొంగిపోయారు. ప్రపంచంలో అతి పెద్ద సైనిక విజయంలాగ ఇది భావించబడుతోంది.

ప్రపంచంలో చాలా ఎత్తైన సరిహద్దు ప్రాంతమని చెప్పబడుతుండే సియాచిన్ పర్వతప్రాంతాన్ని భారతసైన్యం తన అదుపాజ్ఞలలో ఉంచుకుని, రక్షణ కల్పిస్తోంది. కార్గిల్ మంచుప్రాంతములో 1999 - వ సంవత్సరంలో పాకిస్తాన్ సైన్యం లోపలకు ప్రవేశించేందుకు ప్రయత్నించగా, మన భారతసైన్యం ధీరత్వముతో యుద్ధం చేసి విజయాన్ని అందుకుంది.

గణిని యంత్రం సాధనలు!

1953 వ సంవత్సరంలోనే ఒక చిన్న అనలాగ్ గణిని యంత్రాన్ని భారతదేశం రూపొందించింది. 1955 లో HEC 2 M అనే గణిని యంత్రం భారతదేశంలో ఉపయోగించబడింది. 'పరమ్' అనే వరుసక్రమంలో అతి వేగవంతమైన సూపర్ కంప్యూటర్లను భారతదేశం రూపొందించింది.

నేడు, ప్రపంచంలో ఎక్కువగా అంతర్జాలాన్ని ఉపయోగించే దేశాలపట్టికలో భారతదేశానికి రెండవస్థానం. ఐ.టి. రంగంలో భారతదేశం రెండవస్థానంలో ఉంది. ప్రపంచంలో గొప్ప కంప్యూటర్ సంస్థలలో ఎక్కువమంది భారతీయులు ఉన్నత పదవులలో ఉండటమనేది మనకు సంతోషకరమైన విషయం. మనవాళ్ళ కృషికి నిదర్శనం.

ఐ.టి. రంగంలో పని చేస్తోన్న ఓ యువకుడు, అసాధారణంగా ఆదివారం సెలవురోజులలో ఇంట్లో ఉన్నాడు. తన మెయిల్ బాక్సును పరీక్షించాడు. ముఖపుస్తకానికి వెళ్ళాడు. ఇనస్టాగ్రామ్‌లోకి తొంగి చూశాడు. దేనిలోనూ ఆసక్తికరంగా ఏమీ లేకపోవడంతో, తాతతో సంభాషణ మొదలు పెట్టాడు. వేరే దారి లేదు.

ఎందుకో తెలియలేదు, తాతగారి జీవనశైలిని ఎగతాళి చేయాలనిపించింది. నవ్వుతూనే తాతను ప్రశ్నించాడు. ‘‘మీ తరం మనుషుల స్థితి చాలా దయనీయం తాతా! టీ.వి. లేదు; సెల్‌ఫోన్ లేదు; ఎయిర్‌కండిషనర్ లేదు; కంప్యూటర్ - ఇంటర్నెట్ లేదు. ఇంతటి సౌకర్యవంతమైన కారులు లేవు. నాటి రైళ్ళు గుఱ్ఱపుబండి వేగంతో వెళుతుండేవట. లేటెస్ట్ టెక్నాలజీ అంటూ ఏమీ లేదు. ఇవన్నీ లేని జీవితాన్ని నేను ఊహించలేకపోతున్నాను. అయితే ఇవేమీ లేకుండా మీరు పలు సంవత్సరాలు జీవితాన్ని గడిపారు. ఎటువంటి కాలక్షేపం లేకుండా, సమాచార వ్యవస్థ అందించే సౌకర్యాలు లేకుండా, ఏమంతగా రవాణాసౌకర్యాలు లేకుండా ఎలాగ మీరు తట్టుకున్నారో?! ఈ విషయం నాకస్సలు అర్థం కావడం లేదు.’’

మనుమడివైపు ఆప్యాయతానురాగాలతో చూసిన ఆ తాత, మెల్లగా నవ్వుతూ, ‘‘అన్ని తరాలకు సంబంధించి కొన్నికొన్ని విషయాలు ఉంటుంటాయి. కొన్నికొన్ని విషయాలు ఉండకపోవచ్చు. మా తరంలో నువ్వు చెప్పిన వాటిలో ఏ ఒక్కటీ లేకపోవచ్చు. వాటన్నింటినీ మేము సౌకర్యాలు లేనివిధముగా భావించలేదు. అయితే, మీ తరం ఏమేమి కోల్పోతుందో తెలుసా?

ప్రేమ, దయ, మర్యాద, అణకువ, సహనం, పథకరచన, ఆటలు, పుస్తక పఠనం, తోటి మనుషులతో సంభాషణ... ఈవిధంగా మీరు కోల్పోతోన్న



పట్టిక చాలా పెద్దది. ఇవన్నీ లేకుండానే జీవించేందుకు మీకు బాగా సాధ్యమవుతున్నప్పుడు, ఆధునిక పరికరాలు లేకుండా మేము సంతోషంగా జీవించేందుకు కుదరదా? సాంకేతికత రూపొందించిన వస్తువులకు మీరు ఖైదీలుగా మారిపోతున్నారు. అయితే మేము ఎంతో స్వతంత్రంగా జీవించాం’’అంటూ చక్కగా వివరించాడు.

తాత చెప్పిన విషయాలు ఆ యువకుడిని ఆలోచనలో ముంచేశాయి. అతను మౌన ముద్ర వహించాడు. మరలా తాత తన మాటలను కొనసాగించాడు. ‘‘నేను మొత్తం

దేనినుంచి విడుదల కావాలి?

యువతరాన్ని గురించి తప్పుగా చెప్పడం లేదు. జనరేషన్ గ్యాప్ అని చెబుతూ, 'పాతపంచాంగం'అని హేళన చేయడం ద్వారా మంచి విషయాలను కోల్పోవద్దు అని చెబుతున్నాను. మనకు దేనినుంచి విడుదల కావాలనే విషయంలో స్పష్టత ఉండాలి''అని చెప్పాడు.

ఆ తరువాత తాత-మనుమడు చాలాసేపు మాట్లాడుకున్నారు. తాతగారి తరానికి చెందినవారు జీవించిన జీవితాలనుంచి తనకంటూ పలు పాఠాలు లభించినట్లుగా మనుమడు భావించాడు.

తాత చెప్పిన విషయాలు :

● సాయంత్రం పూట పాఠశాల నుంచి ఇంటికి చేరుకోగానే వీధులలో ఆడుకున్నాము. 'ఒంటిపై ఎండ పడాలి, చెమట చిందాలి' అంటూ ఎవ్వరూ పాఠాన్ని చెప్పలేదు. సహజంగానే ఆవిధంగా ఆడుకున్నాము. ఏ.సి.గదిలో కంప్యూటర్ గేమ్స్‌ను ఆడలేదు.

● పాఠశాలలో, వీధులలో ఎంతోమంది స్నేహితులు ఉంటుండేవారు. 'నాకు ముఖపుస్తకంలో కొన్నివేలమంది స్నేహితులు ఉన్నారు' అని ముక్కూముఖం తెలియని స్నేహబంధాలను తలుచుకుంటూ గర్వాతిశయంగా భావించలేదు.

● చిన్నప్పుడు ఎక్కువకాలంపాటు చెప్పులు లేకుండానే నడుస్తుండేవాళ్ళం. సీసాపెంకులు గుచ్చుకుంటాయి; మేకులు గుచ్చుకుంటాయని ఆందోళన చెందేస్థాయికి ఊరునే ఒక పెద్ద కుప్పతొట్టె లాగ మార్చేయలేదు.

● మా తల్లిదండ్రులు సూపర్‌మార్కెట్‌కి వెళ్ళి చైనా ఆటవస్తువులను కొనుక్కొచ్చి మాకు అందివ్వలేదు. మాకు అవసరమయ్యే ఆట పరికరాలను మేమే తయారుచేసుకుంటుండేవాళ్ళం.

● ఆడుకుంటున్నప్పుడు దాహంగా అనిపిస్తే, ఏ ఇంట్లోనైనా మంచినీళ్ళను త్రాగేవాళ్ళం. వీధిపంపులను కొడుతూ మంచినీళ్ళను త్రాగేవాళ్ళం. చెరువులలోని నీళ్ళను త్రాగలేని నీరుగా, కాలుష్యంతో కూడినవిధంగా మేము మార్చేయలేదు.

● వీధిలోనున్న పరిచయస్తుల ఇళ్ళకు, బంధువులు, స్నేహితుల ఇళ్ళకు, వాళ్ళు పిలువకుండానే వెళ్ళి, అక్కడ లభించే ఆహార పదార్థాలను తినేందుకు కుదిరింది. ఎవ్వరూ, ఏ ఒక్కరినీ అన్యులుగా భావించడం అనేది జరిగేది కాదు. సందేహాస్పదంగా చూసే అవకాశం ఉండేది కాదు.

● బంధువులతో అన్యమనస్కంగా మాట్లాడకుండా, హృదయపూర్వకంగా ఎన్నోగంటలపాటు మాట్లాడేందుకు కుదిరింది. ఆత్మీయ బంధం అనే పదానికి నిజమైన అర్థంలాగ బంధువులు ఉంటుండేవారు. నాలుగు మాటలు మాట్లాడి, ఆ తరువాత ఏం మాట్లాడాలో తెలియక సందిగ్ధతతో ఉండటమనేది జరిగేది కాదు. చరవాణి తెరను గోకడం ఉండేది కాదు, అప్పుడు చరవాణి వంటి పరికరాలు ఉంటే కదా! అటువంటివి లేకపోవడం మా అదృష్టం.

● మూడుపూటలా అన్నం, ఇడ్లీ, అట్టు, గంజి అంటూ తింటూ ఉండేవాళ్ళం. శారీరక బరువు విపరీతంగా పెరగడమనేది ఉండేది కాదు. జంక్‌ఫుడ్ అప్పుడు లేదుగా!

● పోషకవిలువలు కావాలంటూ ఏవేవో పొడులు, పానీయాలు, మాత్రలను మా తల్లిదండ్రులు, మాకు అందివ్వలేదు. అయినప్పటికీ ఆరోగ్యంగానే ఉన్నాము.

● 'మీ రక్షణకోసం హెల్మెట్‌ను ధరించి వాహనాన్ని నడపండి' అంటూ న్యాయస్థానం ఆదేశించినప్పటికీ, ఆ ఉత్తర్వులను పట్టించుకోనివారి సంఖ్యే అధికం. మా కాలంలో హెల్మెట్ అవసరమే ఉండేది కాదు. విపరీతమైన వేగంతో వాహనాన్ని తారుమారుగా నడుపుతూ ఉండటం, అలక్ష్యభావన, నియమాలను ఏమాత్రం గౌరవించని క్రమశిక్షణారాహిత్యం ఆరోజుల్లో ఉండేవి కాదు.

ఈవిధంగా ఒక పెద్ద పట్టికను చెప్పిన తాత, ''మా ఛాయాచిత్రాలు నలుపు తెలుపుగా ఉండివుండొచ్చు. అయితే మా తరానికి చెందిన జ్ఞాపకాలు ఇంద్రధనుస్సులాగ రంగులమయం. వాటిలో కొన్ని విషయాలను మీరు అనుభవించేందుకు కుదరకపోవచ్చు. అయితే, మీరు నేర్చుకుని, చక్కగా పాటించేందుకు మా దగ్గర ఎన్నో పద్ధతులు ఉన్నాయి. అవి తరతరాలుగా అనుభవాల ద్వారా సేకరించబడిన బొక్కసములు. నిధినిక్షేపం కొన్ని శతాబ్దాలకు ముందు ఉన్నదైనప్పటికీ, దానిని అందుకునేందుకు ఆత్రుత పడుతుంటాము. పూర్వీకుల నుంచి సంక్రమించిన ఆస్తిపాస్తులను ఆనందంగా స్వీకరించి, అనుభవిస్తుంటాము. ఇటువంటి మంచి పద్ధతులను మాతరం నుంచి స్వీకరించేందుకు మీరు ఎందుకు ముందుకు రావడం లేదు? మీరు ఎన్నో సంతోషాలను కోల్పోతున్నారు తెలుసా?''అని ప్రశ్నించాడు.

ఆ యువకుడు ఆలోచించడం మొదలుపెట్టాడు. ●

మాతృమూర్తులకు విడుదలను అందివ్వండి!

పురుషులు ఈవిధంగా ఆలోచించి చూడండి. మిమ్మల్ని ఒక ఇంటిలో బంధించి, 'ఇద్దరు చిన్నారులను చూసుకోవడమే మీ యొక్క పని' అని చెప్పినట్లయితే, ఎలాగ ఉంటుంది? ఆ పనిలో ఏమాత్రం విశ్రాంతే దొరకనప్పుడు ఏవిధంగా భావిస్తారు? 'నాకు దీనినుంచి విడుదల కావాలి' అంటూ కేకలేస్తూ గొడవ గొడవ చేస్తుంటారు కొందరు.

పిల్లలను పరామర్శిస్తూ, పెంచడమనేది అంతటి కష్టమైన భారం. నిద్రను త్యాగం చేయాల్సివుంటుంది. ఎటువంటి కాలక్షేపాలకు తగిన సమయం లభించదు. బంధుమిత్రుల ఇళ్ళల్లో జరిగే వేడుకలకు వెళ్ళేందుకు కుదరదు. 'చిన్నారి ఎందుకు ఏడుస్తోంది? ఎందుకు తినడం లేదు?' వంటి ప్రశ్నలకు సరైన జవాబులే లభించవు. ఇవన్నీ కలగలసిపోయి అందిస్తుండే మానసిక ఒత్తిడి చాలా దారుణమైనది.

మనకు ఎదురవుతుండే ఆందోళనలు రెండు రకాలు. ఒకటి, ఎప్పుడో జరుగుతుండే చాలా రోజుల ఆందోళన. రెండు, మాటిమాటికీ జరుగుతుండే చాలా రోజుల ఆందోళన.

మీ మేనేజర్ నెలకోసారి ఒక మీటింగ్‌లో పది నిముషాలపాటు మిమ్ములను తిడతాడు. పళ్ళు బిగించుకుని సంభాలించుకున్నట్లయితే, సమస్య అంతటితో ముగుస్తుంది. ఇది మొదటి రకమైన ఆందోళన. మీ గదిలోని స్నేహితుడు మిమ్మల్ని నిద్రపోనీయకుండా గురకలు పెడుతుంటాడు. ఇంకొంతమంది స్నేహితులు, మీతో కలగలసిపోతున్నామంటూ, మిమ్మల్ని చూసిన ప్రతిసారీ మీ భుజంపై చేత్తో తడుతూ మాట్లాడుతుంటారు. ఇవన్నీ తరుచుగా జరుగుతుండే బహుకాలపు ఆందోళనలు. ఇవి ప్రమాదకరమైన, లేనిపోని విసుగును కలిగించే ఆందోళనలు.

పిల్లల పెంపకం కూడ ఇటువంటిదే. ఒక యువప్రాయపు తల్లి దీని నుంచి తప్పుకునేందుకు కుదరదు. వారు తగినంతగా నిద్రపోవడం జరుగదు. తల్లి, తన పిల్లలకు ప్రాణప్రదముగా ఉంటారనే విషయంలో విభిన్న అభిప్రాయం అంటూ ఉండదు. అయితే తల్లికి అంటూ కొన్ని కొన్ని ప్రాథమిక 'ప్రాణాధారాలు' ఉన్నాయి. నిద్ర, మానసికప్రశాంతత, ఆహారం, శారీరకఆరోగ్యం. ఇవన్నీ సరిగ్గా దొరకనివిధంగా పిల్లల పెంపకం తనను ఆందోళనకు గురిచేస్తున్నప్పుడు, ఓ మహిళ విభ్రాంతికి లోనవుతుంది.

అమ్మ అంటే ప్రేమను కురిపిస్తుంటుంది. ఆమె పిల్లలను ఎంతో సంతోషంగా పెంచుతుంది అని చెబుతుంటారు. అయితే, పలు సమయాలలో యువప్రాయంలోనున్న తల్లులు విపరీతమైన మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. యువప్రాయంలోనున్న తండ్రిగా ఒక యువకుడు చేయవలసిన ముఖ్యమైన పని, తమ పిల్లల్ని అప్పుడప్పుడు పరామర్శిస్తూ, భార్యను కాసేపైనా స్వతంత్రంగా ఉండేవిధంగా చేయడం.

భార్య, సాయంత్రంపూట ముఖం కడుక్కుని విశ్రాంతిగా తేనీరు త్రాగుతోన్న సమయంలో ''మేము అంగడికి పోతున్నా'' మంటూ చిన్నారిని ఎత్తుకుని బయలుదేరాలి. ఒక గంటపాటైనా బయట తిరుగాడుతూ, ఆ తదనంతరం ఇంటికి చేరుకోవాలి.

ఎప్పుడూ పిల్లలను చూసుకుంటూ, వారికి తగిన సేవలను చేస్తుండే తల్లికి ఒకానొక దశలో అలసటగా అనిపించవచ్చు. ఒక తల్లి, తన పిల్లల కోసం తన కోరికలను త్యాగం చేయవచ్చు. అయితే కొంతకాలం తదనంతరం ఆమె మనస్సు నిండుగా కోరికలు నిండిపోవచ్చు. మంచి పాటలను వినాలని, మంచి దృశ్యాలను చూడాలని, రుచికరమైన పదార్థాలను తినాలని, ఆమె మనస్సు అడుగవచ్చు. యువప్రాయపు తల్లుల యొక్క ఈ భావనలను, యువప్రాయపు తండ్రులు అవగతం చేసుకోవాలి. అందుకు తగిన ఒకే ఒక మార్గం, అప్పుడప్పుడు పిల్లలను కాసేపైనా ఆమెకు దూరంగా తీసుకెళ్ళి, తీసుకుని రావడం.

ఒకప్రక్క రాత్రిపూట నిద్రను చెడగొడుతుండే చిన్నారి, ఇంకొకప్రక్క ఎప్పుడూ సేవలను ఎదురుచూస్తుండే పసికందులతో, నిద్రను చెడగొట్టుకుని సేవలు చేస్తూ అలసిపోతుండే

యువప్రాయపు తల్లులు ఒక దశలో విసుగు చెందుతుంటారు. ఒక విదేశీ టెలివిజన్ నాటకంలో ఒక దృశ్యం. ఒక మహిళ, తన పిల్లలను చూసుకోమని చెబుతూ, తన తల్లిని ''అమ్మా, నీకు మనుమలు, మనుమరాళ్ళు అంటే అమితమైన ఇష్టం కదా!'' అని అడుగుతుంది. అందుకు ఆ తల్లి, ''నాకు ఐస్‌క్రీమ్‌ను తినడం అంటే చాలా ఇష్టం. అందుకని అర్ధరాత్రి సమయంలో తినేందుకు కుదరదు''అని జవాబిస్తుంది.

ఏ తల్లికైనా పిల్లల పట్ల అమితమైన ప్రేమాభిమానాలే. అందుకని నిత్యం 'పిల్లలూ...పిల్లలూ...పిల్లలూ...'అనే భావనతో ఉంటుండటం కాస్తంత బోరుగా అనిపించవచ్చు. ఈ విషయాన్ని యువప్రాయపు తండ్రి అర్థం చేసుకోవాలి.

'ఇకమీదట ఎప్పుడూ ఇంతేనా?'అనే నీరసంతో కూడిన మానసిక స్థితి ఎదురవుతుంటుంది. కొత్తగా ఓ ఉద్యోగంలో చేరారు. ఒక రోజులో ఎనిమిది గంటలపాటు అవిరళ కృషి చేస్తున్నారు. పదిరోజులు గడిచిపోయాయి. అప్పుడు, 'ఇక మీదట ఎప్పుడూ ఇంతేనా?'అనే అలసట ఏర్పడుతుంటుంది. మధ్యలో దసరా పండుగ వస్తుంది. పనిని తగ్గించి పండుగకు సంబంధించిన చిన్న చిన్న పనులను చేయమని చెబుతారు. రెండు మూడు రోజులపాటు ఏమంతగా కష్టమైన పనులు ఉండవు. అప్పుడు 'ఇకమీదట ఎప్పుడూ ఇంతేనా?' అనే భావన నుంచి బయటపడుతుంటారు.

యువప్రాయపు తల్లులకు కూడ ఇదేవిధమైన అలసట ఎదురవుతుంటుంది. పెళ్ళికి ముందు వరకు స్వతంత్రంగా ఉండి వుంటారు. వివాహం, గర్భధారణ, ప్రసవం, పిల్లల పెంపకం, పిల్లలను పరామర్శించడం, ఏడుస్తుండే పిల్లలను ఓదార్చడం, పిల్లలకు అనారోగ్య సమస్యలు ఎదురైతే, ఆందోళన పడటం అంటూ సదరు యువప్రాయపు తల్లి వేదనలో మునిగిపోవడం జరుగుతుంటుంది.'ఇకమీదట ఎప్పుడూ ఇంతేనా?' అనే భావన ఆమెను భయపెడుతుంటుంది. 'లేదు, ఈ పరిస్థితి మారుతుంది. ఇప్పుడు కూడ నువ్వు విశ్రాంతిగా ఉండవచ్చు'అనే సాంత్వన వచనాలతో ఆమెకు ప్రశాంతతను అందించాలి.

మీ పిల్లలు మూడు, నాలుగేళ్ళ వయస్సును చేరుకునేంత వరకు మీ భార్యకు, తగిన సమయంలో తగిన సాయాలను చేయడాన్ని ఏమాత్రం అలక్ష్యం చేయరాదు. తద్వారా తనకు, కుటుంబంపట్ల మరింతగా ప్రేమాభిమానాలు పెరుగుతుంటాయి. ఒక్కొక్కరి భావనలను గౌరవిస్తూ, ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగడమే కుటుంబ జీవితం. సహచరి యొక్క స్వతంత్రాన్ని ధ్వంసం చేయడం కాదు.

నిజానికి మీ భార్య, లేక మీ కుమార్తెలు మాతృత్వాన్ని ఆస్వాదించాలని అనుకున్నట్లయితే, పురుషులైన మీరు తన బాధ్యతలలో పాటుపంచుకుంటూ, పిల్లలను జాగ్రత్తగా చూసుకుంటూ ఉన్నప్పుడు, వారు అమితమైన ఆనందాన్ని పొందుతూ ఉంటారు. పిల్లల పెంపకంలో తండ్రికి 50% బాధ్యత ఉన్నదనే విషయాన్ని ఎట్టి పరిస్థితులలో మరువరాదు. అది అమితమైన సంతోషాన్ని అందిస్తుంది. ●

విడుదలకు తగిన మార్గాలు !

కొన్ని కొన్నిసార్లు మన క్షేమం కోసమో లేక ఇతరుల క్షేమాభివృద్ధి కోసమో కొన్ని కొన్ని విషయాలను చేస్తూవుంటాము. అటువంటప్పుడు, మన కోపావేశాలను లేక విరక్తిభావనను వ్యక్తీకరించడం లేదు. ఇక్కడ వ్యక్తీకరిస్తుండే ఈ సంతోషమూ ఒకవిధంగా విడుదల భావనే.

మన బలహీనతలను గ్రహించి, వాటిని సరిచేసుకోవలసిన ఆవశ్యకతను అవగతం చేసుకుంటున్నాము. మనం ఏ విషయంలో బలశాలిగా ఉంటున్నామనే విషయాన్ని కూడ గ్రహించి మానసిక తృప్తిని పొందుతున్నాము. ఈ మానసిక స్థితి కూడ ఒకవిధంగా స్వతంత్రమే.

'ఇది ఎందుకు మారలేదు?', 'ఇది ఎప్పుడు మారుతుంది?' అంటూ ఎటువంటి విషయాన్ని గురించి ఫిర్యాదులు చేయకుండా ఆ యా పరిస్థితులను మార్చేందుకు తగిన ప్రయత్నాలను మనమే ప్రారంభించడానికి పేరు కూడ 'స్వతంత్రం'.

నిజం చెప్పాలంటే, ఈ ప్రపంచంలో పిల్లలు అత్యంత స్వతంత్రముగా ఉన్నారు. వారికి గతకాలపు సంఘటనలకు సంబంధించిన కలత లేదు, భవిష్యత్తు అవసరాలను గురించిన భయమూ లేదు. ఈ క్షణంలో సంతోషంగా జీవిస్తున్నారు. వారి యొక్క కోపావేశాలు, తగాదాలు నిరంతరం కాదు. ఇంకొక చిన్నారితో తగాదా పడినప్పటికీ, మరి కొన్ని నిముషాలలో తనతోపాటు కలసిపోవడమనేది పిల్లల యొక్క సహజ లక్షణం. పెద్దవాళ్ళే తమలోని కోపావేశాలను జీవితపర్యంతం మోస్తూవుంటారు.

కోపావేశాలను, విరక్తి భావనలను మోయకుండా, ఇతర బాధ్యతలను పెనుభారమని భావించకుండా, చిన్నారుల మనస్తత్వాలతో ఏ విషయాన్నైనా ఎదుర్కొనేందుకు మీరు సిద్ధముగా ఉన్నట్లయితే... మీకు నిరంతరమైన స్వతంత్రం లభిస్తుంటుంది. ఎలాంటి పరిస్థితులనైనా చిరునవ్వులతో ఎదుర్కొనేందుకు కుదురుతుంది. మీ మనస్సు లేనిపోని విషయాలతో వేదనాభరితమైపోవడమనేది జరుగదు.

స్వతంత్రం అనేది ఏ ఒక్కరి బలవంతపు చేష్టలు లేకుండా, ఎటువంటి ఒత్తిళ్ళకు లొంగిపోకుండా, మనం సాధించాలనుకునే లక్ష్యాన్ని సాధించేందుకు మనం కృషి చేయగల పరిస్థితులు. అటువంటి పని ద్వారా ప్రశాంతత, మానసిక తృప్తి లభిస్తుంటుంది. కఠోరశ్రమకు మధ్యలో మనస్సుకు తగిన విశ్రాంతిని కల్పించేందుకు కుటుంబంతో పాటు సంతోషకరమైన యాత్ర చేసేందుకు ఒకరికి కుదురుతున్నప్పుడు, అతను మంచి ఆర్థికస్వేచ్ఛ, స్వతంత్రంతో ఉన్నాడని అర్థం.

ఒక్కొక్కరూ, తమ అభిప్రాయాలను, తమ కోరికలను బహిరంగముగా చెప్పగలిగిన పరిస్థితులు ఉండాలి. వారి యొక్క సదరు అభిప్రాయాలు, ఎటువంటి ముందస్తు తీర్మానాలు లేకుండా గౌరవనీయంగా స్వీకరించబడుతుండాలి. ఒకరు మరొకరిని ఇబ్బంది పెట్టకుండా, తను ఇతరుల వల్ల ఇబ్బందులను ఎదుర్కోకుండా స్వేచ్ఛగా ఉండగలగడమే స్వతంత్రం. ఇదొక సమాజ స్వాతంత్ర్యానికి నిదర్శనం. బీరువాకు ఒక తాళం, అది వున్న గదికి ఇంకొక తాళం, ఇంటికి ఒక పెద్ద తాళం, బయట గేటుకు ఒక బలమైన తాళాన్ని వేస్తూ, ఈవిధంగా అవసరంలేని స్థాయికి భద్రతను పాటించడమనేది ఒక దేశం యొక్క స్వతంత్ర జీవితాన్ని అవగతం చేస్తుంటుంది. 'తప్పు చేసినట్లయితే చట్టం పిడికిలి నుంచి తప్పించుకునేందుకు కుదరదు' అనే భయం అందరి మనస్సులలో ఉంటున్నప్పుడు క్రమబద్ధమైన స్వాతంత్ర్యం సుసాధ్యం. ఆవిధమైన స్వాతంత్ర్యాన్నే అందరూ ఇష్టపడతారు.

'మనస్సులో ఎటువంటి భయం లేకుండా ఉండటమే, నిజమైన స్వతంత్రం. అక్కడే ఏ ఒక్కరూ తాకలేని హద్దులను మనుషులు తాకుతుంటారు. తలెత్తుకుని, గౌరవనీయంగా కృషి చేస్తుంటారు. మనస్సులోని ఆశలను గ్రహించి, తమ యొక్క విధులను నిర్వహిస్తుంటారు' అని చెప్పారు రవీంద్రనాథ్ ఠాగూర్. అటువంటి విడుదల కోసమైన మార్గములో పయనించుదాం. ●


LINEN PARK®
DHOTIS • SHIRTS • TROUSERS • FABRICS
by
RAMRAJ
CULTURAL
Vibe
CULTURE WITH
A MODERN TWIST
Shop Online @ www.ramrajcotton.in

Culture India™

TRADITIONAL KURTAS • DHOTIS

BY

RAMRAJ©

CULTURAL VIBE

CULTURE WITH
A MODERN TWIST

Shop Online @ www.ramrajcotton.in


RAMRAJ
ACHARYA®
PANCHAKACHAM DHOTIS
Shop Online @ www.ramrajcotton.in

Kokhila®
WOMEN'S INNERWEAR
BY
RAMRAJ©
SOFT.
Stylish.
STRONG.
Experience the feather-light
touch of Kokhila innerwear,
crafted with premium cotton for
unmatched comfort every day.
Designed to move with you,
it's the perfect blend of
elegance and style.
SCAN QR CODE
FOR STORE LOCATION
Available at Ramraj Showrooms and All Leading Textile Shops

మీ ఇంటికే రావలెనా?
రావాలనుకుంటున్నారా?

తేటతెలుపు

చందాదారులుగా మారిపోండి!

'ఉన్నతమైన భావనలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపించాలి' అనే గొప్ప లక్ష్యంతో అత్యంత విలువైన వ్యాసాలను వరుసక్రమంలో ప్రచురిస్తోంది తేటతెలుపు. ఈ మాసపత్రిక ప్రతి ఒక్క కుటుంబంలో భద్రంగా పెట్టుకునే బొక్కెసంలాగ విరాజిల్లుతోంది.

ఒక సంవత్సర చందా రూ.200
రెండు సంవత్సరాల చందా రూ.380

చెక్కు/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపించవచ్చు **VENMAII** అనే పేరిట చెక్కు/డి.డి పంపించవచ్చు. వెనుక మీ పేరు, చిరునామాను వ్రాయండి.

లేక

VENMAII అనే బ్యాంకు ఖాతాకు (A/C No : 1809135000000299, Karur Vysya Bank, Tirupur SR Nagar Branch - IFSC : KVBL0001809) డబ్బును చెల్లించి, దాని యొక్క నకలు ప్రతిని ఫారంతో పాటు పంపించాలి.

- మనియార్డర్లు స్వీకరించబడవు.
- రామ్‌రాజ్ షోరూములన్నింటిలో మీ చందాలను చెల్లించవచ్చు.

VENMAII
10, Sengunthapuram, Mangalam Road, Tirupur-641604.
email: venmaii@ramrajcotton.net

చందాలను చెల్లించేందుకు, తేటతెలుపు పత్రికలను మొత్తంగా కొనుక్కునేందుకు సంప్రదించండి :
ఫోన్ :
0421–4304106, 98422 74137

ఒకే నిముషంలో తేటతెలుపు చందాదారులుగా మారిపోవచ్చు!

మీ చందాను PhonePe G Pay
Net transfer ద్వారా చెల్లించండి.

UPI పరివర్తన ద్వారా మొబైల్ ఫోన్ ద్వారా వెన్‌మై బ్యాంకు ఖాతాకు చందా మొత్తాన్ని చెల్లించవచ్చు. వెన్‌మై UPI id: kvbupiqr.75626@ kvb

Bharat QR code సౌకర్యము ఉన్న మొబైల్ బ్యాంకింగ్ యాప్ ఉన్నవారు, అందులో ఇక్కడ ఉన్న వెన్‌మై బ్యాంక్ ఖాతా QR code - ను స్కేన్ చేసి చందా చెల్లించవచ్చు.

డబ్బు చెల్లించినందుకుగాను బ్యాంకు సమాచారాన్ని Forward చేయండి. దానితోపాటూ మీ యొక్క పూర్తి చిరునామాను, మీ చరవాణి ద్వారా వాట్సాప్ చేయండి. చరవాణి సంఖ్య : 98422 74137

బ్యాంకు ఖాతా వివరాలు : Venmaii
A/C No: 1809135000000299
Karur Vysya Bank,Tirupur SR Nagar Branch
IFSC Code: KVBL0001809.

విద్యార్థి/విద్యార్థినులకు ప్రత్యేక తగ్గింపు

(6 వ తరగతికి పైగా చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ తగ్గింపు అందించబడుతోంది. చందాను చెల్లిస్తున్నప్పుడు విద్యార్థినీవిద్యార్థుల గుర్తింపు అట్ట యొక్క నకలు ప్రతిని జతచేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా :	రెండు సంవత్సరాల చందా :
రూ. ~~200~~ రూ.125 మాత్రమే.	రూ. ~~380~~ రూ.250 మాత్రమే.

సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక తగ్గింపు

(60 యేళ్ళు పైబడినవారికి ఈ తగ్గింపు అందించబడుతోంది. పుట్టినతేదికి సంబంధించిన తగిన ఆధారంతో కూడిన నకలు ప్రతిని జత చేసి పంపించాలి).

ఒక సంవత్సర చందా :	రెండు సంవత్సరాల చందా :
రూ. ~~200~~ రూ.125 మాత్రమే.	రూ. ~~380~~ రూ.250 మాత్రమే.

రామ్‌రాజ్ షోరూములలో రూ.10,000 లకు పైగా దుస్తులను కొనుక్కునేవారికి
ఒక సంవత్సర చందా బహుమతిగా అందించబడుతుంది.

మనం ఏమాత్రం ఇష్టపడని పరిస్థితులు, ప్రమాదకరమైన ఒక పిలుపు, తప్పుడు అలవాట్లు... ఈవిధంగా జీవితానికి తగని ఏచోటు నుంచైనా బయటపడటం అనేది ఒకవిధంగా విడుదలేనని భావించబడుతుంటుంది.

తప్పకుని బయటపడటమూ విడుదలే!

ఎన్నో సంవత్సరాలకు ముందు, ఇటువంటి మోసాలను చూసిన ప్రజలు ప్రస్తుతం అవగాహనను కలిగివుంటారని నమ్మడం జరిగింది. అయితే, కొన్ని నెలలకు ముందు కొన్ని వేలకోట్ల రూపాయలను కొన్ని వేలమంది ప్రజలు కోల్పోయారు. దీని వెనుకనున్న కారణం ఏమిటి? పేరాశ, చపలత్వం ప్రజలను బందీలుగా మార్చేస్తున్నాయి. 'ఎదుటి వారు ఏమనుకుంటారో?'అనే అనవసరమైన భావన పలు గొలుసు లుగా వీరిని కట్టిపడేస్తుంటుంది.

చాలామటుకు ఏ ఒక్కరూ ముక్కూముఖం తెలియని వ్యక్తుల వలన పెద్దగా మోసగించబడటం లేదు. ఒకరు డబ్బులను పెట్టు బడిగా పెట్టి, తనకు తెలిసినవారి చేత పెట్టుబడులు పెట్టించినట్లయితే, అతనికి డబ్బులు దొరుకుతాయనేది ఈ గొలుసు పథకం యొక్క మాయ. ''జనాలను మోసం చేస్తోన్న కంపెనీలలాగ మా కంపెనీ

కొన్ని కొన్ని ఆర్థిక సంస్థల మోసాలు, నమ్మకద్రోహాలు ధారా వాహికలుగా కొనసాగుతూనేవున్నాయి. అధికవడ్డీని ఇస్తామంటూ ఆశ చూపించి, పెట్టుబడిగా పెట్టిన డబ్బులను కొన్ని సంవత్సరా లలో రెండింతలు, మూడింతలుగా తిరిగి అందిస్తామని నమ్మించి చేస్తూవుండే మోసాలను గురించి దినపత్రికలలో చదువుతూనే వుంటాము. ఇటువంటి మోసపూరితమైన విషయాలను చలన చిత్రాలలో, దృశ్యశ్రవణ యంత్రాలలో, దినపత్రికలలో చూసిన తరు వాత కూడ ఎందుకు పలువురు మోసపోతున్నారు? ఈ సమస్యల నుంచి బయటపడకుండా ఇంకా ఎందుకు అటువంటి బందిఖానా లోనే ఉంటూ మోసాలకు గురవుతున్నారు?

మోసం చేయదు. మనకు బాగా పరిచయమైన వ్యక్తి ఇందులో పని చేస్తున్నాడు. ఏదైనా సమస్య ఎదురయ్యేంతగా ఉన్నట్లయితే, వెను వెంటనే అతను మనకు సమాచారాన్ని అందిస్తాడు. మనం పెట్టుబడిగా పెట్టిన డబ్బులను వెనక్కి తీసుకోవచ్చు''అని చెబుతూ ఆశ పెడు తుంటారు. నమ్మకస్థుడైన ఒక వ్యక్తి చెప్పినప్పుడు, నమ్మకంతో పెట్టు బడిని పెట్టడం జరుగుతోంది. ఆ గొలుసుకట్టు నుంచి బయటపడేం దుకు కుదరలేదు. పదవీ విరమణ తరువాత కూడ జీవితం కోసం పొదుపు చేసిన మొత్తం డబ్బులను కోల్పోయామంటూ ఎంతోమంది వయోవృద్ధులు కన్నీటిపర్యంతమైపోవడాన్ని చూస్తూనేవుంటాము. తరచుగా దినపత్రికలలో ఇటువంటి వార్తలను చదువుతుంటాము.

పలువురు స్త్రీలు చీటీల విషయంలో ఈవిధంగానే మోసపోతుం టారు. మోసపోయిన స్త్రీలను అడిగినప్పుడు, వారిలో పలువురు ముక్కూముఖం తెలియని వ్యక్తుల దగ్గర మోసపోవడమనేది జరుగ లేదు. బాగా పరిచయస్తులైనవారి దగ్గరే...ఇంకా చెప్పాలంటే, 'అక్కా', 'అత్తయ్యా', 'అమ్మా'అని పిలుస్తూ స్నేహబంధాన్ని కొనసాగించిన వారి దగ్గరే మోసపోతుంటారు.

మోసాలు చేసేవారి సంఖ్య పెరుగుతూనే ఉంది. విదేశాలలో ఉద్యోగాలను ఇప్పిస్తామని చెబుతూ మోసం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇప్పిస్తామని చెబుతూ మోసం చేస్తున్నారు. ప్రసిద్ధి చెందిన కళాశాల పేరును చెప్పి, అక్కడ సీటును ఇప్పిస్తామని చెప్పి మోసం చేస్తున్నారు. ఈవిధంగా మోసం చేస్తున్నవారిలో ఏ ఒక్కరూ ముక్కూ ముఖం తెలియనివారు కాదు. బాగా పరిచయమైన వ్యక్తులే ఈవిధ మైన మోసాలను చేస్తున్నారు. 'ఇతను ఈ పనిని చేయగలడా? ఇటు వంటి ప్రయత్నం మనకు అవసరమా? ఇది చక్కగా జరుగుతుందా?' వంటి ప్రశ్నలను మనస్సులో సంధించుకున్నట్లయితే, మనం మోసపో వడమనేది జరుగదు. అయితే క్షణమాత్రం చపలత్వం, పేరాశ ఎవరి నైనా ఈ విషయమై బందీగా మార్చేస్తుంటుంది.

డబ్బులకు సంబంధించిన విషయం మాత్రమే కాదు, తొలగి పోవలసిన తరుణాలలో పలువురు చిక్కుకుపోతున్నారు. ఒక స్నేహ బృందంలో కొంతమందికి మద్యపానాన్ని సేవించే అలవాటు ఉన్నట్ల యితే, ఆ బృందంలో మద్యపానం అలవాటు లేనివారిని బలవంత పెట్టి, ఆ యా వ్యక్తులను తాగుడుకు బానిసలుగా మార్చేయడం జరుగుతోంది. ఆఫీస్ పార్టీలో ఉన్నతాధికారి మద్యపానం సేవిస్తు న్నాడు, ఉన్నతాధికారి చేతిలో కప్పుతో ఉన్నప్పుడు, తను మద్యపానం సేవించకపోయినట్లయితే, ఆయన ఏమైనా అనుకుంటాడేమోననే భావనతో త్రాగుడును అలవాటు చేసుకునేవారు ఉంటుంటారు. ఆయనను కాకాపట్టేందుకు ఇదే సరైన సందర్భమని భావిస్తూ, మద్య పానం సేవిస్తూ, జీవితాన్ని నాశనం చేసుకునేవారు కూడ ఉంటుం టారు. యువప్రాయంలోనే చెడు అలవాట్లకు బానిసలైపోతుండే పలువురు, ఈవిధంగా ప్రక్కకు తప్పుకోవలసిన సమయలో దృఢచిత్త ముతో ప్రక్కకు తొలగనివారే!

స్త్రీలకు ఇంకొకవిధంగా సంకట పరిస్థితులు ఎదురవుతుంటాయి. ''నాకు తెలిసిన ఒకతను ఊరగాయ పచ్చడిని అమ్ముతున్నాడు. భలే రుచిగా ఉంది''అంటూ స్నేహితురాళ్ళ బృందం ఆమె తలపై పెడు తుంటారు. ఆ పచ్చడిని కొనేందుకు ఇష్టపడకపోయినప్పటికీ, 'ఆమె వేరేవిధంగా అనుకోకూడదు'అనుకుంటూ కొంటుంటారు. ఈవిధంగా అప్పడాలతో మొదలై చీరల వరకు ఆ పట్టిక కొనసాగుతుంటుంది.

ఇంకా కొంతమంది మహిళలు ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ అంటూ ఏదో ఒక శిక్షణ తరగతులలో చేర్పిస్తుంటారు. తమకు తోడుగా ఒకరు కావాలి కాబట్టి, ఈ విషయమై ఇష్టపడనివారికి కూడ వల విసురుతుంటారు. మరికొంతమంది తమంతటకు తామే ఆ వలలో చిక్కుకుపోతుంటారు. ప్రక్కింటి స్నేహితురాలు జిమ్‌కు వెళ్ళడాన్ని చూసి, ఆ మరుసటిరోజే తాము కూడ జిమ్‌లో చేరుతుండే మహిళల సంఖ్య అధికమే. శారీరక బరువును తగ్గించుకునేందుకు సైకిల్‌ను తొక్కుతుండే స్నేహితుడిని చూసి, తను కూడ అదేవిధంగా ఖరీదైన సైకిల్‌ను కొనుక్కునేవారు కూడ ఉన్నారు. ప్రారంభకాలపు ఆసక్తికి తదనంతరం, ఆ సైకిలు బూజుపట్టి పోతుంటుంది.

పొదుపు విషయంలో శ్రద్ధాభక్తులతో ఉండాలి. ఒక రూపాయి అయి నప్పటికీ, ఒక లక్ష రూపాయలు అయినప్పటికీ, మన డబ్బులను చక్కగా ఖర్చు చేయాలనే స్పష్టత ఉండాలి. ఆ స్పష్టత ఉంటే చాలు, ఖచ్చితంగా విడుదలే! •

పాఠకుల స్పందన!



'తేటతెలుపు'జూలై, 2025-'నిబద్ధత'ప్రత్యేకసంచిక చదివాను. సంతోషంలో మునిగితేలాను. జీవితంలో నిబద్ధ తకు ఎంతటి ప్రాధాన్యత అనే విషయాన్ని అవగతం చేసు కున్నాను. 'నిబద్ధతే విజయం యొక్క అసలు రహస్యం!' అనే వ్యాసం చాలా బాగుంది...అభినందనలు!

– టి. శుభశ్రీ, విజయవాడ

'నిబద్ధత' ప్రత్యేక సంచిక నేటి యువతకు అత్యంత ఉపయుక్తం. వారు జీవితములో పైకి ఎదిగేందుకు తగిన ఉపయుక్తమైన వ్యాసాలతో తీర్చిదిద్దిన ఆ ప్రత్యేక సంచిక భావితరాల కోసం దాచుకోవలసిన బొక్కసం వంటిది. చిన్న ప్పట్నుంచి 'నిబద్ధత' గురించి పెద్దల మాటల ద్వారా వింటూనేవున్నాను. కానీ, ఇంత వివరణాత్మకంగా తెలుసు కునేందుకు 'తేటతెలుపు' మాసపత్రిక ఒక అవకాశాన్ని కల్పించినట్లయ్యింది. మీ కృషికి నా శుభాకాంక్షలు!

– ఆలా శ్రీనివాస్, పెద్దాపురం

ఒక్కొక్క నెల 'తేటతెలుపు' ప్రత్యేక సంచికను తప్ప కుండా చదువుతుంటాను. 'నిబద్ధత'ప్రత్యేక సంచికగా మాకు అందించిన తేటతెలుపు మాసపత్రికను అత్యంత నిబద్ధతతో చదివాను. జీవితంలో ప్రతి ఒక్కరికీ నిబద్ధత అవసరమనే విషయాన్ని చాలా వివరణాత్మక వ్యాసాలతో చక్కగా వివరించారు. ఈ ప్రత్యేక సంచిక అత్యంత ఉపయుక్త మైనది. రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపకులు వ్రాసిన సంపాద కీయం అందరినీ ఉద్వేగపరుస్తుండే వేదవాక్కు.

– ఎల్. సరస్వతి, వరంగల్

వృద్ధాప్యంలో విడుదల!

యాభైసంవత్సరాలవయస్సులోనే ఒకరు, తమ జీవితంలో అధిక ఆదాయాన్ని సంపాయించే అవకాశాన్ని పొందు తుంటారు. అన్ని సంవత్సరాల అనుభవానికి లభించే పదోన్నతి, జీతం పెరుగుదల అతడిని అగ్రస్థానానికి చేరవేస్తుంటుంది. అప్పుడే కుటుంబ బాధ్యతలు అధికమవుతుంటాయి. అన్ని బాధ్యతలను మోస్తూ బొంగరంలాగ తిరుగాడాల్సివుంటుంది. అయితే మనస్సు యొక్క వేగానికి తగినవిధంగా శరీరం సహకరించదు. ఆ వయస్సుకే తగిన శారీరక సమస్యలు ఒక్కొక్కటిగా మొదలవుతుంటాయి.

హడావుడిగా అన్ని పనులు జరుగుతున్న సమయంలో గభాల్న పదవీ విరమణ వయస్సును చేరుకోవడం జరుగుతుంటుంది. శరీరాన్ని బలహీనపరుస్తుండే శారీరక రోగాలు, అప్పటివరకు ఉన్న ప్రాధాన్యత తగ్గిపోయి, తత్ఫలితముగా ఎదురవుతుండే మానసిక ఆందోళన, దారుణమైన అనుభవాల వలన ఏర్పడుతుండే మానసిక కృంగుబాటు అంటూ అన్నింటినీ సంభాలించి దృఢచిత్తంతో పనులను చక్కబెట్టాల్సిన కాలం ఇది.

శరీరం, మనస్సు ముదరడం మొదలైన విషయాన్ని అవగతం చేసుకోవాలి. భారాలు, బాధ్యతలు అన్నింటిని ముగించి, పలు విధాలైన అనుభవాలను మెదడులో భద్రపరుచుకుని ముందుకు సాగుతున్నప్పుడు, ఒక్కొక్కరూ ఎదుర్కొంటుండే సమస్యే ఇది. ఈ వయస్సులో శారీరక బలం ఏవిధముగా ఉన్నప్పటికీ, మనస్సును యౌవ్వనంగా ఉంచుకున్నట్లయితే, వృద్ధాప్యాన్ని ఉత్సాహంతో ఎదుర్కోవచ్చు. శరీరానికి మాత్రమే వృద్ధాప్యం అనే మార్పు. మనస్సుకు కాదు. జీవితములో మరచిపోయిన తీయనైన విషయాలను మరలా గుర్తుకు తెచ్చుకుని, ఆనందించేందుకు సిద్ధపడుతున్నప్పుడు, మన మనస్సు యౌవ్వనంతో ఉంటుంటుంది.

ఏదైనా కొత్త విషయాన్ని సంతోషంగా నేర్చుకుంటూ, కొత్త కొత్త అనుభవాలను వెదుకుతూ ఉన్నట్లయితే, మనకు వయస్సు పైబడదు. ఇప్పటివరకు యంత్రంలాగ పని చేసిన మనస్సుకు, శరీరానికి విశ్రాంతి లభిస్తోన్నందుకు ఆనందించాలి. ఉదయాన్నే నడక వ్యాయామాన్ని చేయడం వలన శుభ్రమైన గాలిని శ్వాసించడంతోపాటు ప్రాతఃకాలపు అందాలను చూస్తూ ఆనందించవచ్చు.

మనుమలు, మనుమరాళ్ళను బుజ్జగిస్తూ ఆనందించండి. వారికి అవసరమైనవాటిని అందించండి. పిల్లల ప్రపంచానికి వెళ్తున్నప్పుడు మీరు కూడ చిన్నారిలాగ మారిపోతుంటారు. 'నాకు అన్నితెలుసు' అనే గర్వాతిశయాన్ని వదిలేసి, ఏమీ తెలియని చిన్నారిలాగ మారిపోతే చాలు... పిల్లల ప్రేమాభిమానాలతో తమ ప్రపంచంలోకి మిమ్మల్ని ఆహ్వానిస్తుంటారు.

ఏ ఒక్కరికీ అనవసరమైన సలహాలను చెప్పరాదు. అవసరమైన వారికి మీ అనుభవపాఠాన్ని సంక్షిప్తంగా చెబుతూ మార్గనిర్దేశం చేయండి. అది బోధన చేసినట్లుగా అనిపించకూడదు. ఈ వయస్సులో నాలుకను అదుపులో పెట్టుకోవడం అత్యంతావశ్యకం. ఇప్పటివరకు రుచిగా తినినట్లుగా ఇకమీదట కూడ తినాలని అనుకోవద్దు. శరీరం అంగీక రిస్తున్న ఆహార పదార్థాలను మాత్రమే తినండి. వైద్యులను సంప్ర దించాల్సిన అవసరం ఉండదు.

మనస్సును శాంతపరుచగల శక్తి కళలకు ఉంది. మీరు ఇష్టపడు తుండే కళలో సమయాన్ని గడిపేందుకు ప్రయత్నించండి. సంగీతం, చిత్రలేఖనం, ధ్యానం, రచన అంటూ ఏదైనా ఉండొచ్చు. కొత్తగా ఏదో ఒక కళను నేర్చుకునే ప్రయత్నం చేయవచ్చు.

అన్నింటికంటే ముఖ్యమైనది, ఆర్థికబలం. చివరిదశ వరకు ఎవరి సాయాన్ని ఎదురుచూడనివిధంగా పొదుపు చేయాలి. మీ యొక్క అవసరాలకు తగినవిధంగా ఆ పొదుపు మొత్తం ఉన్నట్ల యితే బాగుంటుంది.

పని లేకుండా విశ్రాంతి తీసుకుంటుండే వృద్ధాప్యకాలంలోనే పలువురి మనస్సులలో ఏవేవో జ్ఞాపకాలు అలలుగా ఎగిసెగిసి పడుతుంటాయి. గతకాలంలో ఎదుర్కొన్న మానసిక గాయాలు, ద్రోహాలు, నిరాకరణలను తలుచుకుంటూ వేదనపడుతుంటారు. అలాంటి విషయాలన్నింటిని మరచిపోయినట్లయితే వృద్ధాప్యం అనేది ఒక విడుదల కాలమే! ●

ఇదంతా ఏమాత్రం విడుదల కానేకాదు!

ఒక సైనిక శిబిరానికి కొత్తగా ఒక సేనానాయకుడు నియమించబడ్డాడు. మొదటిరోజు, ఆయన సైనికదళ శిబిరాన్ని చుడుతూ చూసినప్పుడు, ఒక చెట్టు క్రిందనున్న బల్లకు ఇరువైపులా ఇద్దరు సైనికులు కాపలా కాస్తుండటం కనిపించింది. ఆ బల్లపై ఎవ్వరూ లేరు. ఆ బల్లకు చుట్టుప్రక్కల కూడ ఏ ఒక్కరూ లేరు. ''ఇక్కడ మీరు ఎందుకు కాపలా కాస్తున్నారు?''అని ఆ సైనికులను ప్రశ్నించాడు సదరు సేనానాయకుడు. ''మాకూ తెలియదు సార్. ఎన్నో సంవత్సరాలుగా ఈ బల్లకు ఇద్దరినీ కాపలాగా పెడుతున్నారు. ఈరోజు మేము ఆ డ్యూటీని చేస్తున్నాము''అని బదులిచ్చారు ఆ సైనికులు.

సందిగ్ధతకు లోనైన సేనానాయకుడు, అంతకుముందు విధులను నిర్వహించిన సేనానాయకుడిని ఈ విషయమై ప్రశ్నించాడు. ''నాకు కూడ దాని వెనుకనున్న కారణం తెలియదు. అక్కడ ఇద్దరు వీరులను కాపలాకు పెట్టడం జరుగుతుంటుందని చెప్పారు. అందుకే నేను కూడ ఆ పద్ధతిని పాటించేవిధంగా చేశాను. ఆ విషయాన్ని గురించి తెలుసుకోవాలని నాకు అనిపించలేదు''అని బదులిచ్చాడు. ఆ విధంగా ఇంకొక నలుగురు మాజీ సేనానాయకులను ఈ విషయమై ప్రశ్నించాడు. ఐదవ సేనానాయకుడిని దూరవాణి ద్వారా సంప్రదించి, ఈ విషయాన్ని గురించి చెప్పగా, దిగ్భ్రాంతికి లోనైన సదరు ఐదవ మాజీ సేనానాయకుడు, ''ఏంటీ? నేను పదవీ విరమణ పొందుతోన్న చివరిరోజు, ఆ బల్లకు రంగులు వేశారు. ఆ రంగులు ఆరేంతవరకు ఆ బల్లపై ఎవ్వరూ కూర్చోకూడదనే అక్కరతో ఇద్దరు సైనికులను కాపలాకు పెట్టాను. ఏమిటి మరీ విచిత్రంగా ఉందే! ఆ రంగులు ఇంకా ఆరలేదా?!''అంటూ ప్రశ్నించాడు.

ఇటువంటి అర్థంలేని పద్ధతులను, దారుణమైన పనులను విడుదల అంటూ భావించకూడదు. ఈవిధముగా ఏ యే విషయాలను విడుదల అని చెప్పేందుకు కుదరదు?

- బహిరంగ ప్రదేశాలలో దారుణమైన చెడ్డమాటలను మాట్లాడటం విడుదల కాదు.
- ఎవరినైనాసరే, మానసికంగా, శారీరకంగా కష్టాలకు గురిచేయడమనేది విడుదల కాదు.
- మన ఆశ కోసం పర్యావరణాన్ని ధ్వంసం చేయడమనేది విడుదల కాదు.
- దేనినైనా అవసరానికి మించి ఉపయోగించి వ్యర్థం చేయడం, తరువాతి తరాన్ని ఇబ్బందులకు గురిచేస్తుంది. అది కూడ విడుదల కాదు.
- ఎటువంటి ఆధారం లేకుండా ఇతరులను గురించి చాడీలను మాట్లాడుతుండటం అనేది విడుదల కాదు.
- బహిరంగ ప్రదేశాలను అశుభ్రం చేయడం, ప్రభుత్వానికి సంబంధించినవాటిని ధ్వంసం చేయడమనేది విడుదల కాదు.
- ఇతరుల భావోద్వేగాలను గాయపరచటం విడుదల కాదు.
- మనం సంతోషంగా కాలక్షేపం చేయడం కోసం ఇతరుల వ్యక్తిత్వాలను హేళన చేయడమనేది విడుదల కాదు.
- 'ఇవన్నీ తెలియకపోవడం వల్లనే ప్రశాంతంగా ఉంటున్నాను' అనుకుంటూ ప్రాథమిక విషయాలను గురించి కూడ తెలుసుకోకుండా ఉంటుండే అబద్ధమైన జీవితం కూడ విడుదల కాదు.
- 'ఎవ్వరితో గొడవలు లేకుండా ఒంటరిగా, ప్రశాంతంగా ఉన్నాను' అని చెప్పడం కూడ విడుదల కాదు. ఒంటరితనం భావన కాలగమనంలో మానసిక వేదనలో ముంచేస్తుంటుంది.
- ఈర్ష్యాద్వేషాలతో ఉంటూ ఇతరులను గురించి ఎప్పుడూ చాడీలు చెబుతుండటమనేది విడుదల కాదు.
- ఇతరులను తక్కువగా అంచనా వేస్తూ అన్యాయంగా ప్రవర్తిస్తూ ఉండటం విడుదల కాదు.

అంతరంగం నుండి వస్తుండే విడుదల!

“ఎందుకు రెండువారాలుగా స్కూలుకు రాలేదు? ఈ రెండు వారాలలో ఎన్ని పాఠాలను ముగించివుండొచ్చు తెలుసా?”

ఈ ప్రశ్నను కఠినమైన ధోరణితో అడిగింది ఉపాధ్యాయిని కాదు, విద్యార్థిని. 8 యేళ్ళ చిన్నారి, నడుముపై చేతులను పెట్టుకుని, ఈ ప్రశ్నను అడగ్గా, ఏమని చెప్పాలో తెలియక సందిగ్ధతకు లోనయ్యింది సదరు ఉపాధ్యాయిని. మూడవ తరగతికి పాఠాలను చెబుతుండే ఆ ఉపాధ్యాయిని, ఆప్యాయతానురాగాలను పంచుతుండటం వలన ఎప్పుడూ పిల్లలు ఆమె చుట్టూ ఉంటుంటారు. ఆమెను, తమ ఇంట్లోని ఒక వ్యక్తిగా భావిస్తుంటారు.

తన తండ్రి ఆకస్మిక మరణం వలన ఎదురైన ఆందోళన, అందువలన బహుదూరం ప్రయాణం చేసి, తన తల్లిని ఓదార్చి, కొన్ని రోజుల తరువాత తిరిగి రావడం జరిగింది. సదరు ఆందోళన, అలసటతో నాలుగు నెలల గర్భిణియైన ఆమెకు గర్భవిచ్ఛిత్తి జరిగింది. సరిగ్గా ఆ సమయములో తన భర్త ఉద్యోగ నిమిత్తమై వేరే ఊరుకు వెళ్ళినందువలన, తన వ్యథలను పంచుకునేందుకు ఏ ఒక్కరూ లేకపోవడంతో అల్లాడిపోయింది. ఈ విషయాలన్నీ రెండు వారాలలోపు జరిగాయి. ఆపైన సెలవులను తీసుకునేందుకు అవకాశం లేనందున ఆ వేదనను భరిస్తూ పాఠశాలకు చేరుకుంది ఆ ఉపాధ్యాయని. ఆమె వదనం విచారముగా గోచరించింది.

“నాకు ఒంట్లో బాగా లేదు” అని మాత్రమే ఆ ఉపాధ్యాయిని జవాబు చెప్పింది. “మీకు ఏమైంది మిస్... జ్వరమా?” అంటూ ఇంకొక చిన్నారి ఆందోళనతో ప్రశ్నించింది. “అవును, జ్వరం కూడ వచ్చింది. సరే, మనం పాఠాలను మొదలుపెడదామా?” అంటూ విషయాన్ని దిశ త్రిప్పేందుకు ప్రయత్నించింది ఆ ఉపాధ్యాయిని. రెండు వారాలుగా జరిగిన సంఘటనలు గుర్తుకురావడంతో ఆమె కన్నీటిపర్యంతమైపోయింది. అయితే పిల్లలు మాత్రము ఆమెను రకరకాల మాటలతో ఓదార్చేందుకు తమ వంతు ప్రయత్నాలను చేయసాగారు.

“ఇప్పుడు మీకు ఫర్వాలేదా?” అంటూ తన క్షేమసమాచారాన్ని గురించి మొదటగా ప్రశ్నించిన చిన్నారి, మరలా ఆ ఉపాధ్యాయిని ముందుకొచ్చి అడిగింది. “అవును, ఫర్వాలేదు. మనం పాఠానికి వెళ్దామా?” అని చెప్పి, కన్నీళ్ళను తుడుచుకుంది ఆ ఉపాధ్యాయిని. “ఫర్వాలేదని చెప్పి, ఎందుకు ఏడుస్తున్నారు మిస్?” అంటూ ఆ విద్యార్థిని అడగడంతో, ఆ ఉపాధ్యాయిని మళ్ళీ ఏడ్వడం మొదలుపెట్టింది. “సారీ, ఆ నొప్పి జ్ఞాపకానికి వచ్చింది. అందుకే ఏడ్చాను. దానిని తలుచుకుంటేనే ఏడుపొస్తోంది” అని కళ్ళను తడుచుకుంటూ నవ్వేందుకు ప్రయత్నించింది. సంభాలించుకుని తన కుర్చీలో కూర్చుంది.

అందరూ చిన్నారులు ఆమె దగ్గరకు వచ్చి, ఆదరణతో తమ టీచర్ చేతులను పట్టుకున్నారు. టీచర్‌కు జ్వరం వచ్చిందా అనుకుంటూ ఒక చిన్నారి, టీచర్ గొంతుభాగాన్ని తాకి చూసింది. ''కడుపు నొప్పిగా వుందా టీచర్? నాకూ అలాగే తట్టుకోలేని కడుపునొప్పి, ఏడ్చేశాను. మా అమ్మ నాకొక కషాయాన్ని ఇచ్చింది. వెంటనే నొప్పి తగ్గిపోయింది. నేను ఇంటికెళ్ళి మా అమ్మకు చెప్పి, కషాయాన్ని తీసుకొచ్చేదా టీచర్?''అంటూ ఇంకొక చిన్నారి అడిగింది. ఆ పిల్లల ప్రేమాభిమానాలకు ఆ టీచర్ మరింతగా ఏడ్చేసింది.

''ఏడ్వకండి టీచర్. అమ్మ గుర్తుకొచ్చిందా?''అంటూ ఒక రెండు జడల చిన్నారి ప్రశ్నించింది. ''అవును''అని బదులిచ్చింది టీచర్. ''ఇందుకే నేను ఇప్పుడే మా అమ్మకు చెప్పాను మిస్. నేను పెళ్ళి చేసుకోను. తర్వాత మా అమ్మను వదిలేసి, ఇంకొకరి అమ్మగారింటికి వెళ్ళాల్సి వస్తుంది. మీలాగ మా అమ్మకు ఒంట్లో బాగా లేకపోతే ఎవరు చూసుకుంటారు టీచర్? నాకెందుకు ఆ గొడవ?''అంటూ తల వంచుకుని ఆ చిన్నారి చెప్పగా, నవ్వు ఆపుకోలేకపోయిన ఆ టీచర్ బిగ్గరగా నవ్వింది.

''హయ్యా...టీచర్‌గారు నవ్వారు''అంటూ అందరు చిన్నారులు ఆమెను చుట్టుముట్టి కౌగిలించుకున్నారు. ఆమె పొట్టపై మెల్లగా చేత్తో రుద్దింది ఒక చిన్నారి. ''ఇప్పుడు చూడండి టీచర్. ఆ నొప్పులు మాయమైపోతాయి''అంటూ అందరూ ఏకస్వరంతో చెప్పారు.

''అవును బుజ్జిపాపలు! నాకిప్పుడు నొప్పి లేదు. అన్నీ మరచిపోయాను''అని చెప్పిన టీచర్, మానసిక తృప్తితో నవ్వింది. ఆ చిన్నారుల ప్రేమాభిమానాలతో, ఆదరణతో, ఆలింగనాలతో తన యొక్క కష్టాలను, ఒంటరితనం భావనను వదిలేయడం జరిగింది. పరిపూర్ణ ప్రేమాభిమానాలలో మునిగిపోయి, ఆమె తన సమస్యల నుంచి విడుదలను పొందడం జరిగింది.

మనస్సులో తలెత్తుతుండే భావనలే ఒకరు బందీగా మారుతుండే భావనకు, విడుదల భావనకు కారణము. ఒక్కొక్కరికీ జీవితములో సంతోషం, విజయం, ఐశ్వర్యం అంటూ పలు విషయాలు అవసరమవుతుంటాయి. ప్రేమాభిమానాలు, అంకితభావం, నిబద్ధతతో దేనినైనా చేస్తున్నప్పుడు ఇవి లభిస్తుంటాయి. మధ్యలో ఎలాంటి సమస్య అడ్డుపడినప్పటికీ, ఆ యా సమస్యల నుంచి మనం ఏవిధంగా బయట పడుతున్నామనే విషయాన్ని అనుసరించి మన విడుదల ఉంటుంటుంది. ఈ విషయంలో తగిన జాగ్రత్తతో ఉండాలి. అవసరమైతే పెద్దల సలహాలను తీసుకునేందుకు వెనుకాడరాదు.

ఎటువంటి కట్టుబాట్లు లేకుండా మన జీవన పయనానికి సంబంధించిన నిర్ణయాలు మనమే తీసుకునేందుకు కుదిరినప్పుడు, మనకు భవిష్యత్తును గురించిన భయం ఉండదు. ఎదురుచూపులు పేరిట ఈ ప్రపంచం మన నెత్తిపై పెడుతుండే భారాలు అన్నింటినుంచి విడుదల పొందడమే నిజమైన స్వతంత్రం.

శరీరం బాధింపుకు లోనై, ఇతరుల సాయం లేకుండా ఏమాత్రం కదలలేని ఒక దివ్యాంగుని గురించి ఆలోచించి చూడండి. అదే సమయంలో ఒక చెఱసాల ఖైదీని, రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒకేవిధమైన పనిని చేస్తుండే కార్మికుడిని పోల్చి చూడండి. ఈ ముగ్గురూ తమకు స్వతంత్రమే లేదని చెబుతుంటారు. ఎందుకంటే, ఒక్కొక్కరి దృష్టిలో స్వతంత్రం అనేది విభిన్నమైనది.

'ఇతరుల సాయం లేకుండా నేను ఇంటిగడపను కూడ దాటలేక పోతున్నాను. ఒక గ్లాసు మంచినీళ్ళను కూడ త్రాగేందుకు ఎవరో ఒకరి సాయం కోసం ఎదురుచూస్తూ వేచియుండాల్సిన దారుణమైన స్థితిలో నేనున్నాను. ఈ పరిస్థితి ఏ ఒక్కరికీ ఎదురుపడకూడదు''అని వేదనపడుతుంటాడు దివ్యాంగుడు. 'నాకు అన్నీ ఉన్నప్పటికీ, ఈ విధంగా ఒక గదిలో బందీగా ఉంటున్నానే... ఈ గడప దాటివున్న ప్రపంచాన్ని నేను చూడలేకపోతున్నానే. అనుకున్న సమయములో, అనుకున్న చోటుకు వెళ్ళగల స్వతంత్రం నాకు లేదుగా? ఒక ఖైదీగా బంధించబడిన నాకు, ఇప్పుడే ఈ విషయం అర్థమవుతోంది'అంటూ గొణుగుతుంటాడు చెఱసాల ఖైదీ.

కార్మికుడు వేరేవిధముగా వ్యథాభరితుడైపోతుంటాడు. 'ఒకవేళ నేను జైల్లో ఉన్నా, మూడుపూటలా ప్రశాంతంగా భోజనం చేసి, విశ్రాంతి తీసుకుంటుండేవాడిని. ఈవిధంగా రోజూ ఉదయాన్నే నిద్రలేవగానే బస్సు ఎక్కి, ఆఫీసుకు చేరుకుని, గానుగెద్దులాగ కష్టపడుతూ, మరలా ట్రాఫిక్‌లో జనసందోహం మధ్య ఒత్తిడికి గురవుతూ, ఇంటికి చేరుతుండే కష్టమైన జీవితాన్ని జీవించవలసి వస్తోందే?'అంటూ అతను గొణుగుతుంటాడు.

అందరికీ కొన్ని కొన్ని విషయాలలో స్వతంత్రం ఉంటుంటుంది. కొన్ని కొన్ని విషయాలలో కట్టుబాట్లు ఉంటుంటాయి. మన మనస్సు ఏవిధముగా భావిస్తుంటుందో, మన జీవితం కూడ అలాగే ఉంటుంది అనేది నిజం. ●

తడబడకుండా తప్పకుండా అందుకోవాలి విడుదల!

ఒకతను రోజూ ఉదయాన్నే నడకవ్యాయామాన్ని చేస్తుంటాడు. ఉద్యానవనానికి వెళ్ళడు. తన ఇంటి చుట్టుప్రక్కలనున్న వీధులలోనే నడుస్తుంటాడు. ఒకరోజు ఆ యా వీధులను దాటుకుని, ప్రక్కనున్న ప్రదేశానికి వెళ్ళాడు. అప్పుడే ఒక అందమైన బంగళా అతని కంటబడింది. ఆ కట్టడాన్నికంటే ప్రహరీగోడకు ప్రక్కనున్న చెట్టే అతని దృష్టిని ఆకర్షించింది.

అది వేరొకరి ఇల్లు అనే ఆలోచనే లేకుండా అతను గేటును తెరిచి, లోపలకు వెళ్ళి చెట్టును చూడసాగాడు. అప్పుడే అది పెరుగుతోంది. పచ్చని ఆకులు మెరుస్తుండటంతో, నాలుగువైపులా కొమ్మలు దట్టంగా ఉన్నాయి. అక్కడక్కడ కొన్ని పువ్వులు పుష్పిస్తున్నాయి. అతను ఆ చెట్టు అందాన్ని చూస్తూవుండగా, ‘‘ఎవరు ? ఎవరు కావాలి మీకు ?’’అంటూ గదమాయించినట్లుగా ఓ గొంతు వినిపించింది. అతను, ఆ ఇంటి యజమాని అనే విషయం అర్థమయ్యింది.

‘‘మీరు వాకిట్లో చాలా అందమైన చెట్టును పెంచుతున్నారు. ఈ నగరములో ఇటువంటి అపూర్వమైన ఒక చెట్టును చూడగానే మిమ్మల్ని అభినందించాలని అనిపించింది’’అని చెప్పగా, ఆ ఇంటి యజమాని సంతోషానందభరితుడై, అతడిని తమ ఇంట్లోకి ఆహ్వానించి, కాఫీని అందించాడు. సంభాషణ ముగిసిన తరువాత అతను వాకిలిని దాటి బయటకు వచ్చినప్పుడు, ఆ ఇంటి యజమాని, తన పనిమనుషులను పిలిచి, ‘‘ఈ చెట్టు కొమ్మలను నరకండి’’అని చెప్పడం అతని చెవులకు వినిపించింది.

ఇతను అదే వీధి చివరివరకు నడకవ్యాయామాన్ని చేస్తూ తిరిగి వచ్చినప్పుడు, ఆ చెట్టు కొమ్మలు నరికివేయబడి, ప్రహరీగోడకు బయటివైపున ఉన్నాయి. ఇప్పుడు అటువైపు చూడగా, ఆ చెట్టు గందరగోళంగా కనిపించింది. చుట్టూ వ్యాపించిన కొమ్మలన్నీ నరికివేయబడ్డాయి. వాటికి ఉన్న పువ్వులన్నీ రాలిపోయాయి. పైకెదుగుతోన్న కొమ్మలను మాత్రమే వదిలేశారు. ఆ దృశ్యాన్ని చూసిన ఇతనికి ఆందోళగా అనిపించింది. ‘ఈ ఇంటాయనకు ఏమైనా పిచ్చిపట్టిందా? నేను చెట్టును పొగడటాన్ని ఓర్చుకోలేక చెట్టును ఈవిధంగా నరికించాడే ? ఎందుకు ఈవిధంగా చేశాడు ? ఈ రోజుల్లో ఇలాంటి మనుషులే ఎక్కువగా ఉన్నారు. నేను లోపలకు వెళ్ళకుండా ఉండాల్సింది. వెళ్ళినా ఆ చెట్టును పొగడకుండా ఉండాల్సింది’అని అనుకున్నాడు.

ఆ తరువాత సదరు వ్యక్తి ఆ వీధివైపుకే వెళ్ళలేదు. మూడు నెలల తదనంతరం నడక వ్యాయామం చేస్తున్నప్పుడు, ఒక స్నేహితుడు ఫోన్ చేయడంతో, చరవాణిలో మాట్లాడుతూ ఆ వీధికి చేరుకున్నాడు. చరవాణిని ఆపేసిన తదనంతరమే తను ఆ వీధి వరకు వచ్చిన విషయం అతనికి తెలిసింది. ‘సరే, ఇక్కడిదాకా వచ్చాం కదా! ఆ ఇంటిదాకా వెళ్ళి, ఆ చెట్టు ఎలాగ ఉన్నదో చూద్దాం’అనుకుంటూ అటువైపుకు

వెళ్ళాడు. ఇతనికి సంభ్రమాశ్చర్యాలు. ఆ చెట్టు బాగా ఎత్తుగా పెరిగింది. కొమ్మలను నరికినట్లుగానే అనిపించలేదు. నిండుపచ్చదనంతో, దాని నీడ చల్లగా ఉంది. చెట్టు నిండుగా ఎన్నో పువ్వులు. ఆ పువ్వులతో ఎవరో ఆ చెట్టుకు అలంకరణ చేసినట్లుగా ఉంది. గతంలో తను చూసినదానికంటే, ఇప్పుడు ఆ చెట్టు ఎంతో అందంగా కనబడుతోంది. అతనికి చాలా సంతోషంగా అనిపించింది.

యథేచ్ఛగా వాకిట్లోకి వచ్చిన ఆ ఇంటి యజమాని ఇతడిని చూడగానే గుర్తుపట్టి, ''రండి...రండి...చాలారోజులుగా ఈ ప్రక్కకే రావడం లేదనుకుంటా? ''అని అడిగాడు. ఇతను సందిగ్ధతతో ''ఇప్పుడు...''అని నవ్వుతూనే ప్రశ్నించాడు. ''చెట్టు బాగా పెరిగింది. బాగా పువ్వులున్నాయి. నాకు ఆశ్చర్యంగా ఉంది''అని అన్నాడు.

''అవునండీ... ఆరోజు నేను అటుఇటు వ్యాపించిన కొమ్మలను నరికించకుండా ఉన్నట్లయితే, ఈ చెట్టు అడ్డదిడ్డంగా పెరిగేది. పువ్వులు చక్కగా పుష్పించకుండా కేవలం ఆకులతోనే ఉంటుండేది. ఆరోజు కొమ్మలను నరికించడం వలన ఈరోజు చక్కగా పెరిగి, బాగా పువ్వులను అందిస్తోంది. ఇందుకు మీకే కృతజ్ఞతలను చెప్పాలి. మీరు ఆరోజు ఈ చెట్టువైపు అంతటి అక్కరతో చూస్తుండగా, నాకు ఆ చెట్టుకు సంబంధించిన చేయాల్సిన పనులు గుర్తుకొచ్చి వెంటనే చేయించాను''అంటూ గర్వంగా వివరించాడు ఆ ఇంటాయన. ఇతనికి సంతోషం.

ఇది జీవితానికి కూడ సరిపోలుతుంటుంది. జీవితంలో అభివృద్ధికోసం ఇదే లక్ష్యం అనుకుంటూ ఆ దిశగా కృషి చేస్తున్నప్పుడు, అందరి యొక్క దృష్టి దానిపైనే ఉండటం లేదు. ఏవేవో ఆశలు, మానసిక సంచలనాలు మనస్సును అటుఇటు త్రిప్పుతుంటాయి. మన దృష్టిని దిశ త్రిప్పేందుకు తగిన సాంకేతిక విషయాలు విపరీతంగా వచ్చేసాయి. వాటిని అలక్ష్యం చేసి మనస్సును ఏకీకృతం చేసి, కృషి చేయకపోయినట్లయితే, యౌవనం, ప్రతిభ, తెలివితేటలు అంటూ అన్నీ వేడికి ఆవిరైపోయిన నీరులాగ మారిపోతుంటుంది. నిటారుగా పెరిగి, చక్కని పువ్వులను అందించిన ఆ చెట్టు నేర్పించే పాఠం ఇదే.

స్వతంత్రం, ప్రేమాభిమానాలు, సంతోషానందాలు, అవగాహన అంటూ ఆశావహ దృక్పథంతో కూడిన భావనలన్నీ ఈవిధంగా ఏకైక లక్ష్యంతో వెదికి అవగతం చేసుకుంటుండేవే. స్వతంత్రం అనేది బయటనుంచి వచ్చేది కాదు, అది మనలో ఉంటుంది. రుచికరమైన పనస తొనలు మనకు, కష్టించి పనసపండును కోసినప్పుడే దొరుకుతూ ఉంటాయి. ఆవిధంగా ఏదైతే స్వతంత్రానికి వ్యతిరేకమైనదో, వాటన్నింటినీ దాటుకుని మనలో మనం వెదుక్కున్నప్పుడే స్వతంత్రం లభిస్తుంది.

స్వతంత్రానికి వ్యతిరేకమైన చర్యలు ఏమిటేమిటి అనే విషయాలను కనిపెట్టి, వాటి నుంచి మీరు బయటపడేందుకు ప్రయత్నించాలి. ఆ తరువాత ఏదైతే మీ దగ్గర లేనప్పుడు లేక కోల్పోయినప్పుడు, దానిని బయట నుంచి మీరు తెచ్చుకునేందుకు కుదురుతుంది. సహజమైన జీవితంలో మీరు స్వతంత్రాన్ని ఎట్టి పరిస్థితులలో కోల్పోవడం లేదు.

ఒక వజ్రాన్ని దుమ్ముధూళి, మురికి, రాళ్ళు మూసివేస్తుండటం వలన అది ఆకర్షణను కోల్పోయి దొరికినట్లుగా, స్వతంత్రం కూడ మాయమై లభిస్తుంటుంది. వజ్రానికి మెరుగుపెట్టినప్పుడు మెరిసేవిధంగా చేసినట్లుగా, మీరు కూడ స్వతంత్రాన్ని వికసింపజేయండి. అనవసరమైన మానసిక ఒత్తిళ్ళను తొలగించడమే మనస్సు స్వతంత్రంతో వికసించేందుకు ఒకే ఒక మార్గం. ●

RAMRAJ
కాటన్
భారతీయ సంస్కృతి

తేటతెలుపు

భావనలు

THEATA TELUPU

తెలుగు మాసపత్రిక

సంపుటి - 8 సంచిక - 5
ఆగస్ట్, 2025
విలువైన ప్రచురణ - లోకజ్ఞానసూచిక

గౌరవ సంపాదకులు
కె.ఆర్. నాగరాజన్

సంపాదకుడు
టి.జె. జ్ఞానవేల్

కార్యనిర్వాహక సంపాదకుడు
ఐ. అరుణ్

పుస్తక అలంకరణ - సమాచార సేకరణ
తరు మీడియా (ప్రై) లిమిటెడ్.,
A2, క్రింది అంతస్తు, నెం:110,
ట్రినిటీ కాంప్లెక్స్, నాలుగవ అవెన్యూ,
అశోక్ నగర్, చెన్నై - 600 083.
చరవాణి : 99529 20801
email : contacttharu@gmail.com

ఈ పుస్తకంలోని ఏ ఒక్క భాగమూ ముద్రాపకుని వ్రాత పూర్వకమైన ముందస్తు అనుమతి పొందకుండా మలి ముద్రణ చేయడమో, అచ్చు మరియు అంతర్జాల ముద్రణా విధానాలలో మలి ముద్రణ చేయడమో, కాపీరైట్ చట్టరీత్యా నిషేధించబడినది.

Published by
K.R. NAGARAJAN
Published from
10, Sengunthapuram, Mangalam Road
TIRUPUR-641604, TAMILNADU
Phone No : 0421- 4304106
Cell No : 98422 74137

ఆ కాలములో స్వతంత్రం!

'చిన్నప్పుడు స్వతంత్రంగా ఉన్నాము' అని కొంతమంది అను కుంటుంటారు. మరికొంతమందికి 'ఆ కాలంలో మనుషులు స్వతంత్రంగా జీవించారు. మనమే బంధిఖానాలో ఉన్నట్లుగా జీవిస్తున్నాము'' అనే వేదన. ఆదిమానవుల గుహ జీవితం స్వంతంత్రమైనదిగా మనకు అనిపించవచ్చు. ఉద్యోగానికి వెళ్ళి సంపాయించాల్సిన అవసరం లేదు. అప్పులు బాధలు లేవు. ఇ.ఎమ్.ఐ సమస్యలు లేవు. ఏదో ఒక గుహలో జీవిస్తూ, దేనినో వస్త్రంలాగ ధరించి, ఏదో ఒక జంతువును వేటాడి, తింటూ జీవించినవారు, స్వతంత్రంగా జీవించినట్లుగా మనకు అనిపించవచ్చు. అయితే వారి జీవితాలలోని సమస్యలను గురించి ఒక్కసారి ఆలోచించి చూడండి. ఏ జంతువు తాకిడికి చనిపోతామేమోననే భయంతో జీవిస్తూ, ఎక్కువరోజులపాటు తినేందుకు ఏమీ దొరక్కపోవడం వలన పస్తులు ఉంటూ, ఏది ఆహారం? ఏది విషమనే సంగతి తెలియకుండా, కంటికి కనిపించినవాటిని తింటూ కాలినడకతో తిరుగాడిన కాలం స్వతంత్రమైనది అని చెబుతుండేవారిలో ఏ ఒక్కరూ అటువంటి జీవితాన్ని జీవించాలని ఆశించడమనేది లేదు. అయితే తరచుగా ఆ విషయాన్ని గురించే మాట్లాడుతుంటారు.

ఇల్లు కట్టడాన్ని అలవాటు చేసుకుని, గ్రామాలలో బంధురికాలతో కలిసి జీవిస్తూ, వ్యవసాయాన్ని చేయడం అలవాటైనప్పుడే, మానవ జీవితములో ప్రశాంతత మొదలయ్యింది. కుటుంబవ్యవస్థ, బాధ్యతలు మనలను బందీలను చేసినట్లుగా అనిపించవచ్చు. అయితే సదరు విషయమే మనస్సుకు స్వతంత్రాన్ని అందించి, మనుషులు ఎన్నో విషయాలను కనిపెట్టేందుకు ప్రధాన కారణం, నేటి ఆధునిక కాలంలోని మన జీవితం, ఆ స్వతంత్రం మనకు అందించిన బహుమతే!



స్వతంత్రం అనేది సహజం!

మనుషులకు సహజసిద్ధంగానే స్వతంత్ర భావన ఉంటుంది. అందుకనే ఒకరిని దండించాలనుకునే ప్రభుత్వం, సదరు వ్యక్తిని చెఱసాలలో బంధిస్తోంది. ఒకరికి విధించబడుతుండే అది పెద్ద దండన అనేది, అతని స్వతంత్రాన్ని లాగేయడమే. ఆ స్వతంత్రాన్ని కోల్పోయినట్లయితే, అతను ప్రతి నిముషం వేదనలో మునిగిపోవడం జరుగుతుంటుంది.

అనుకున్న సమయానికి అనుకున్న చోటుకు ఎటువంటి అడ్డంకులు లేకుండా వెళ్ళడానికంటే ఒక పెద్ద స్వతంత్రం వేరొకటి లేదు. నాలుగు గోడల మధ్యన బంధింపబడి, ఇనుప చువ్వల తలుపులకు బయట కనబడుతుండే ఒక వరండాను మాత్రమే రోజంతా చూస్తూ ఉండటం కంటే దారుణమైన దండన వేరొకటి లేదు. ఎవరినైనా ఆ విషయం మానసికంగా బాధిస్తుంటుంది.

ఎక్కువమంది తమను గురించి తాము ఏవేవో విషయాలను ఊహించుకుంటూ, తమను బలహీనమైన వ్యక్తులుగా, ప్రతిభా పాటవాలు లేనివారుగా భావించుకుంటూ, ఒక కలల చెఱసాలలో తమను తాము బందీలుగా చేసుకుని జీవిస్తుంటారు. మన భావనలు మనలను ఒక గొలుసుకు కట్టివేసేందుకు అనుమతించకూడదు. మన నుంచి మనం విడుదలను పొందుతున్నప్పుడు, ఈ చెఱసాల యొక్క తలుపు తెరుచుకుంటుంది.

మనస్సుకు స్వతంత్రం!

ఒకతను అటవీమార్గంలోనుంచి వెళ్తున్నాడు. 'విడుదల...విడుదల...'అంటూ ఎవరో కేకలు వేస్తుండటం అతనికి వినిపించింది. సమీపంలోనున్న గుహలోనుంచి ఆ గొంతు వినిపించసాగింది. అతను ఆ గుహను సమీపించగానే, అదొక రామచిలుక గొంతు అనే విషయం అర్థమయ్యింది. ఆ గుహ లోపలకు వెళ్ళి చూడగా, ఒక బంగారపు గూడులో బంధించబడింది ఒక అందమైన రామచిలుక. ఆ గుహలో ఒక వ్యక్తి కూడ కనిపించలేదు. ఆ రామచిలుకను బంధించిన వ్యక్తి వచ్చేంతలోపు, దానికి విడుదలను కల్పించాలని ఆ గూడువైపుకు వెళ్ళాడు. ఆ గూడు తలుపును చాలా కష్టపడి తెరిచాడు. అయితే, ఆ రామచిలుక బయటకు ఎగురుకుంటూ వెళ్ళ లేదు. 'నువ్వు కోరుకున్న విడుదల లభించింది. ఎగురుకుంటూ వెళ్ళిపో'అంటూ బిగ్గరగా అరిచాడు. అప్పుడు కూడ ఆ రామచిలుక గూట్లోనేవుంటూ 'విడుదల...విడుదల...'అంటూ అరిచింది.

వెంటనే అతను గూట్లోకి చేతిని పెట్టి, ఆ రామచిలుకను బయటకు తీసి, అది ఎగిరేవిధంగా చేసేందుకు ప్రయత్నించాడు. అది తన గోళ్ళతో అతని చేతిపై గుచ్చినట్లుగా చేసి ఇబ్బంది పెట్టింది. అయినప్పటికీ, దానిని ఎగిరేవిధంగా చేశాడు. కానీ, ఆ రామచిలుక మరలా గూట్లోకి వెళ్ళి, 'విడుదల...విడుదల...'అని అరవసాగింది. మన మనస్సుకు ఒక విషయాల గొలుసును తగిలించి, విడుదల కోసం పోరాడుతున్నవారిలాగ మనలను గురించి మనం భావించుకుంటుంటాము. ఆ గొలుసును తెగ్గొట్టడమే మనస్సుకు స్వతంత్రం.

స్వతంత్రం యొక్క బాధ్యతలు!

బాధ్యతలను మోస్తుండే చోటు నుంచి విడుదల పొందడాన్ని స్వతంత్రం అని భావించేందుకు కుదరదు. బాధ్యతలను చేయాల్సిన ఆవశ్యకత లేని జీవితాన్ని స్వతంత్ర జీవితం అని చెప్పేందుకు కుదరదు. మనకు లభిస్తుండే అవకాశాలు, వసతి సౌకర్యాలను అనుసరించి అధికపక్షం మనం ఏమేమి చేయగలమో, దానిని సాధించి చూపించడమే స్వతంత్ర జీవితం యొక్క అర్థం.

మనం ఒక నిర్ణయాన్ని తీసుకుని, ఒక పనిని చేసినప్పుడు, దాని యొక్క ఫలితాలకు మనం బాధ్యత వహించాల్సివుంటుంది. అది మంచి ఫలితమో, చెడు ఫలితమో, వాటి ఫలితాలకు మనం కారణకర్తలమనే విషయాన్ని అంగీకరించాలి. ఆ విషయంలో ఎటువంటి వెనుకబాటు ఉండకూడదు. ఫలితాల యొక్క లక్షణాలను గ్రహించి, మనఃస్ఫూర్తిగా పనులను చేయడంలోనే మన స్వతంత్రం ఉంటుంది.

విడుదల అనేది...

- ఒక్కొక్క విషయంలో మనం ఇష్టపడే అవకాశాన్ని ఎంపిక చేసుకోగల హక్కును కలిగివుండటం.
- మనం ఇష్టపడే నిర్ణయాన్ని అనుకున్న సమయంలో మన ఇష్టప్రకారం తీసుకోగల అవకాశం ఉండటం.
- తోటి మనుషులకు ఉంటుండే అదే హక్కు మనకూ ఉండటం.
- మన జీవితంలో ఎదురవుతుండే కష్టాలను ధైర్యంగా ఎదుర్కోగల శక్తిని కలిగివుండటం.
- మానసిక ఒత్తిడి, ఆందోళన, ఈర్ష్యాద్వేషాలు అంటూ ఎటువంటి నిరాశావహమైన భావనలు లేకుండా జీవించడం.
- తను శోకంలో మునిగిపోతూ, మనలను కూడ మానసిక ఆందోళనలోకి నెట్టివేస్తుండే వ్యక్తుల నుంచి దూరంగా జరిగిపోవడం.
- హేళనలు, హద్దులు దాటడం, ఎటువంటి పుకార్లు లేకుండా ప్రశాంతంగా జీవించేందుకు తగిన అవకాశం లభించడం.
- మనం ఆశించే జీవితాన్ని జీవించేందుకు తగిన వరం లభించడం.

సమస్యల నుంచి విడుదల!

తల నుంచి పాదం వరకు తనకు వున్న అన్నిరోగాలను పట్టిక వేసి, అన్ని రోగాలను ఒకే ఒక మందుతో నయం చేయండి అంటూ ఒకతను అడిగినట్లు ఒక హాస్యభరిత సన్నివేశం ఉంది. ఆవిధంగా తన సమస్యలు అన్నింటినుంచి బయటపడాలనుకుంటున్నాడు ఒక రైతు. అందుకు తగినవిధంగా ఏదైనా ఒక పరిష్కారం ఉంటుందా? అంటూ వెదకసాగాడు. నిత్యం స్నేహితుల దగ్గర ఈ విషయం గురించే గొణుగుతుంటాడు.

ఆ రైతు నివసిస్తోన్న గ్రామానికి ఒకరోజు, ఒక సన్యాసి తన శిష్యుల తోపాటు వచ్చాడు. గ్రామం మధ్యనున్న రావిచెట్టు క్రింద కూర్చుని గ్రామస్థులను దీవించసాగాడు. ‘‘ఆ సన్యాసి చాలా గొప్ప శక్తిమంతుడు. నీ సమస్యలను గురించి ఆయనకు చెబితే, ఖచ్చితంగా నీ సమస్యకు తగిన పరిష్కారం లభిస్తుంది’’అంటూ అతని స్నేహితులు చెప్పారు.

వెంటనే ఆ రైతు, సదరు సన్యాసి దగ్గరకు చేరుకున్నాడు. తనకు ఆ సన్యాసి చెప్పే మంత్రాన్ని ఎవరైనా వింటే ఏం చేయాలనుకుంటూ, అందరూ వెళ్ళేంతవరకు ఓపిగ్గా వేచియున్నాడు. గ్రామస్థులందరితో ఆ సన్యాసి మాట్లాడటం ముగిసిన పిదప, ఆ సన్యాసి ముందుకెళ్ళి సాష్టాంగ నమస్కారం చేసి, తన సమస్యలను గురించి చెప్పాడు.

‘‘స్వామీ, నా భార్య నన్ను ఎటువంటి కారణం లేకుండా తిడుతూనే వుంటుంది. పిల్లలు నా మాటలను లెక్కచేయడం లేదు. అంతెందుకు, పొలం పనులకోసం నేను పెంచుతోన్న ఎద్దులు కూడ నేను చెప్పిన విధంగా ఏ పనిని చేయడం లేదు. పొలం సారవంతంగా లేకపోవడంతో, ఏ విత్తనాలను నాటినప్పటికీ మంచి పంట చేతికి అందడం లేదు. దొరుకుతున్న ఆదాయంతో కుటుంబాన్ని నడపడం చాలా కష్టంగా ఉంది. కొంతమంది కుళ్ళుబోతులు నా గురించి అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారు’’అని వివరిస్తున్నప్పుడు ఆ రైతు కన్నీటిపర్యంతమైపోయాడు. ‘‘ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించేవిధంగా ఒక మంత్రాన్ని నాకు చెప్పండి’’అని అభ్యర్థించాడు.

ఆ సన్యాసి సదరు రైతును కరుణార్ద్రహృదయంతో చూస్తూ, ‘‘బిడ్డా, నువ్వు చాలా పెద్దగా భావించే విషయాన్ని తరిమివేసి, నిజాన్ని వెదకాలి. అదే నీకున్న ఒకే ఒక మార్గం’’అని చెప్పాడు. రైతు కాసేపు ఏదో విషయాన్ని గురించి ఆలోచించాడు. ‘‘ఇదుగో, ఇప్పుడే వస్తాను స్వామీ’’అని చెప్పి, ఇంటివైపుకు పరుగులు పెట్టాడు. తన భార్యతో ‘‘ఈరోజు నేను సన్యాసం స్వీకరించబోతున్నాను’’అని చెప్పాడు. ఆశ్చర్యంలో మునిగిపోయిన తన భార్యకు జరిగిన విషయాన్ని చెప్పాడు.

‘‘ఇదుగో చూడండి, మీకు ఏదైనా సమస్య ఎదురైనట్లయితే, మీకు సాయపడేందుకు నేనున్నాను. కుటుంబాన్ని వదలి వెళ్ళకండి’’అని అతని భార్య ఎంతగా బ్రతిమలాడినప్పటికీ, ఆమె మాటలను పట్టించుకోలేదు. తనకంటూ రెండు జతల బట్టలను మాత్రం తీసుకున్నాడు. ‘‘వెళ్ళొద్దు నాన్నా’’అంటూ కన్నీళ్ళు పెట్టుకున్న తన కుమారులను ప్రక్కకు నెట్టి, ఆ సన్యాసి దగ్గరకు చేరుకున్నాడు. ఒక బొట్టు కన్నీరు లేకుండా కుటుంబాన్ని వదిలేసి రావడమనేది అతనికి గర్వాతిశయంగా అనిపించింది. సన్యాసిని సమీపించాడు. ‘‘ఈరోజు నుంచి నేను మీ శిష్యుడను. మీతోపాటే వస్తాను’’అని అన్నాడు. ‘‘నేను తరిమేయమని అన్నది ...’’అంటూ ఆ సన్యాసి ఏదో చెబుతుండగా, ఆయనను

సమస్యలకు తగిన పరిష్కారం!

మానవ జీవితమే సుఖదుఃఖాల సంగమం. సమస్యలను ఎదుర్కొంటూ అందుకు తగిన పరిష్కారాలను వెదికి, ఆ యా సమస్యల నుంచి బయటపడి, జీవితాన్ని సుఖమయం చేసుకునేందుకైన ప్రయత్నాలను చేయాలి.

ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకున్నప్పుడు, అందుకు తగిన పథకాన్ని రూపొందించుకోవాలి. ఆ పథకాన్ని అమలుచేయడంలో ఏమాత్రం వెనక్కి తగ్గకూడదు. లక్ష్యం దిశగా కార్యనిర్వహణ చేస్తున్నప్పుడు ఏమైనా సమస్యలు ఎదురైనప్పుడు, ఆ యా సమస్యలను ధైర్యంగాఎదుర్కోవాలి. ఎటువంటి సమస్యలనైనా ఎదుర్కొనేందుకు ధైర్యంతోపాటు ఓర్పు కూడ కావాలి. సాధారణముగా మనం ఒక విషయాన్ని చేయాలనుకున్నప్పుడు, ఆ విషయమై ప్రోత్సహించేవారికంటే, నిరుత్సాహపరుస్తుండేవారి సంఖ్యే అధికం. కాబట్టి అటువంటి నిరుత్సాహపూరితమైన పరిస్థితులు ఎదురైనప్పుడు ఓర్పుతో, లక్ష్యం దిశగా తగిన కృషి చేయాలి. అదేవిధంగా ఆ విషయమై అనుభజ్ఞుల సలహాలను స్వీకరించేందుకు ప్రయత్నించాలి. వారి సలహాలు, సమస్యలకు తగిన పరిష్కారాలను సూచిస్తూ, లక్ష్యాన్ని చేరుకునేందుకైన మార్గాన్ని సులభతరం చేయవచ్చు.

అదేవిధంగా ఏదైనా సమస్య ఎదురైనప్పుడు, ఆ సమస్య ఎక్కడ, ఎప్పుడు, ఎలా ప్రారంభమైనదనే విషయాన్ని గుర్తించి, అందుకు తగిన పరిష్కార పద్ధతిని అమలుచేయాలి. ఏ ఒక్క సమస్య శాశ్వతం కాదు. అది తాత్కాలికమైనదే. ఆ సమస్యను పరిష్కరించడం ద్వారా కొంత అనుభవం లభిస్తుంటుంది. తద్వారా భవిష్యత్తులో మరలా అటువంటి సమస్య ఎదురైతే, దానిని చాలా సులభంగా పరిష్కరించడం జరుగుతుంటుంది. నేలపైకి విసిరేసిన బంతి తిరిగి పైకి ఎగిరినట్లుగా, సమస్యలు ఎదురైనప్పుడు కృంగిపోయినప్పటికీ, ఆ బంతిలాగ క్రింద పడిన ప్రతిసారి పైకి లేవడం జరుగుతుంటుంది. కాబట్టి, ఆ విషయంలో మానసిక బలాన్ని పెంచుకోవాలి. ఒక దీపాన్ని తలక్రిందులుగా పట్టుకున్నప్పటికీ, దాని యొక్క జ్వాల ఎప్పుడూ తలక్రిందులుగా మారదు. ఆవిధంగా బలమైన వ్యక్తిత్వము, అనుకున్నది తప్పక సాధించాలనే సంకల్పశక్తి ఉన్నవారిని ఎటువంటి సమస్య అడ్డగించలేదన్నది నిజం. ఈవిధంగా మానసికబలంతో సమస్యలను పరిష్కరించుకోవాలి.

మాట్లాడనీయకుండా “ఏమీ చెప్పొద్దు స్వామీ, నేను మీతో కలసి పోయాను” అని జవాబిచ్చాడు. ఆ సన్యాసి ఒక విధమైన మర్మమైన నవ్వుతో, ఆ రైతును తనతోపాటు పిలుచుకుని వెళ్ళాడు.

ఆ గ్రామం నుంచి ఒక అటవీమార్గంలో ఆ సన్యాసిబృందం తమ పయనాన్ని మొదలుపెట్టింది. ఆ రైతు, తనను తాను ఒక సన్యాసిగా భావించుకుంటూ ఉత్సాహవంతంగా నడువసాగాడు. అలా ఎక్కువ సేపు కొనసాగలేదు. ఎక్కువ దూరం నడవడం వలన కాళ్ళ నొప్పులు. సూర్యాస్తమయం ముగియగానే చలి మొదలయ్యింది. ఆకలిగా అనిపించింది. సన్యాసి శిష్యులు అందించిన కాస్తంత ఆహారంతో అతని కడుపు నిండలేదు. రాత్రంతా ఒక చెట్టునీడన చలితో వణికిపోతూ పడుకుని నిద్రపోతున్నప్పుడు ఆ రైతుకు ఇంటి జ్ఞాపకం వచ్చింది.

మరుసటిరోజు ఉదయాన్నే అతని ముఖం మారిపోయింది. అతడిని చూసిన సన్యాసి, “ఏమయ్యింది? ఒకేరోజులో ఈవిధంగా మారిపోయావు?” అని ప్రశ్నించాడు. ఆ రైతు కోపంతో, “అన్నింటికీ మీరే కారణం. మీ మాటలను విని ప్రియమైన నా భార్యను వదిలేసి వచ్చాను. నా పిల్లలను కూడ వదిలేశాను. పొలంలో కలుపుమొక్కలను పీకేసి, నీళ్ళు పోయడాన్ని కూడ మరచిపోయాను. నాకు బుద్ధి చెప్పి, నన్ను మార్చేయకుండా, మీతోపాటే పిలుచుకుని వచ్చారు. ఇదేమైనా న్యాయమైన విషయమేనా?” అంటూ అరిచాడు.

అందుకు ఆ సన్యాసి నవ్వుతూ, “బిడ్డా! నా మాటలను నువ్వెక్కడ విన్నావు? నన్ను నువ్వు మాట్లాడనీయలేదుగా? నీలోనున్న ‘నేను’ అనే అహంభావమే నీ భార్య పనుల్లో లోపాలను కనిపెడుతుంటుంది. కుమారులపై ప్రేమాభిమానాలను కురిపించకుండా, వారిపై ఆధిపత్య ధోరణిని చూపేవిధంగా చేసింది. అందుకే నీ మనస్సులో, నీ కుటుంబ సభ్యులు నిన్ను గౌరవించడం లేదనే భావన తలెత్తింది. ఆ ‘నేను’ అనే భావనను తరిమివేయమని చెప్పాను. కానీ, నువ్వు తప్పుగా అర్థం చేసుకుని కుటుంబాన్ని వదిలేశావు. కాబట్టి అహంభావం నుంచి విడుదలను పొంది, ఇంటికి వెళ్ళు. నీ భార్యను క్షమించమని అడుగు, నీ పిల్లలపై ప్రేమాభిమానాలను కురిపించు. వ్యవసాయాన్ని నిబద్ధతతో చేసేందుకు ప్రయత్నించు. అన్నీ మారిపోతాయి” అని హితోపదేశం చేసి, ఆ రైతును ఇంటికి పంపించాడు.

కొన్ని సంవత్సరాల తరువాత ఆ సన్యాసి ఆ ఊరుకు వచ్చినప్పుడు, గ్రామస్థులందరికీ తగిన సూచనలను అందించే గొప్ప వ్యక్తిగా ఆ రైతు మారిపోవడాన్ని చూడటం జరిగింది. సన్యాసి రాకను తెలుసుకున్న ఆ రైతు, తన కుటుంబసభ్యులతో వచ్చి, ఆ సన్యాసి ఆశీర్వచనాలను పొందాడు. తన జీవితంలో ఏర్పడిన మార్పులను ఆ రైతు, సదరు సన్యాసికి సంతోషానందాలతో వివరించాడు.

అలాగే ఒక గొడుగు మనలను ఎండావానలనుంచి కాపాడుతుంటుంది. దాని నుంచి ఆ ప్రయోజనాన్ని పొందేందుకు మనం దానిని మోయాల్సివుంటుంది. మన సమస్యలు కూడ అటువంటివే. వాటిని మోస్తూ, వాటిని పరిష్కరించి ముందుకు సాగుతుండాలి. ‘నేను’, ‘నా వల్లనే కుదురుతుంది’ వంటి భావనలు మన మనస్సు లోనుంచి తొలగిపోయినట్లయితే, జీవితంలో మనకు ఎటువంటి సమస్యలు ఎదురుపడవు. జీవితం ఆనందమయంగా మారుతుంటుంది. ●

ఒక మహిళ నాలుగు ఇళ్ళల్లో ఇంటిపనులను చేయసాగింది. అనారోగ్య సమస్యలతో బాధలు పడుతోన్న తన భర్త వలన అప్పుడప్పుడు పనికి వెళ్ళలేని పరిస్థితులు ఎదురవుతుంటాయి. ఇంచుమించు ఆ మహిళ యొక్క ఆదాయమే, ఆ కుటుంబానికి జీవనాధారంగా ఉంటోంది.

అకస్మాత్తుగా భర్త చనిపోయాడు. భర్త చనిపోయిన వేదన ఒక వైపు...వైద్య ఖర్చులకోసం చేసిన అప్పులభారము మరొకవైపు... ముగ్గురు పిల్లలను పెంచి పెద్దజేయాల్సిన కుటుంబ బాధ్యతలు. ఈ కలతలు అన్నింటినుంచి విడుదలను పొందేందుకు, ఆమె ఎలాంటి విపరీతమైన నిర్ణయాన్ని తీసుకోలేదు. ఇప్పటికే నాలుగు ఇళ్ళల్లో పనులను చేస్తోంది. అదనంగా ఇంకొక ఇంట్లో పని చేయడాన్ని మొదలుపెట్టింది.

ఎటువంటి గొణుగుడు, సణుగుడు లేకుండా చిరునవ్వుల వదనముతో పనులను చేస్తుంటుంది కనుక, ఆమెకు అన్ని ఇళ్ళల్లో మంచి ఆదరణ లభిస్తుంటుంది. వాకిట్లో ముగ్గులు వేయడంతో మొదలుపెట్టి, వంటసామానులను శుభ్రం చేయడం వరకు గతంలోలాగానే చక్కగా చేసింది.

ఆమె జీవితం మనకు చెప్పే నీతి ఏమిటంటే, మన అవసరాలను గుర్తించి, వాటికి తగినవిధంగా లక్ష్యాలను నిర్ణయించుకుని, అందుకు అనుగుణంగా కార్యాచరణను మొదలుపెడితే, మన జీవితములో ఎదురయ్యే కష్టాలనుంచి విడుదల లభిస్తుంటుంది.

ఇది ఇంకొకరి కథ... 70 యేళ్ళ వయస్సును చేరుకున్న కొబ్బరి బోండాల వ్యాపారి వీరయ్య. ఆ వయస్సులో చేతులలో వణుకుడు లేకుండా, పదునైన కత్తితో, ఆయన కొబ్బరిబోండాలను కోస్తూ, కొబ్బరి నీళ్ళను అందించేవైనమే అందరినీ ఆకర్షిస్తుంటుంది. ఒక్కబొట్టు కొబ్బరినీళ్ళు కూడ వృథా చేయకుండా సమర్థవంతముగా వాడకందారులకు అందిస్తుంటాడు. కొబ్బరినీళ్ళను త్రాగిన తరువాత కొబ్బరి చిప్పలలోని లేత కొబ్బరిని చక్కగా తీసి ఇస్తుంటాడు.

ఈ వయస్సులో ఆయన ఎందుకు పని చేయాలి? ఆయనకు ఇద్దరుకుమారులు, ఇద్దరుకుమార్తెలు. అందరూ మంచి ఉద్యోగాలలో ఉన్నారు. వేర్వేరు ఊరులలో విడివిడి కుటుంబాలుగా ఉంటున్నారు. తన గ్రామంలో సొంతింట్లో తన భార్యతోపాటు ఉంటున్నాడు వీరయ్య. ఇటీవల తన భార్య చనిపోయినప్పటికీ, కొబ్బరిబోండాల వ్యాపారాన్ని నిలిపివేయకుండా కొనసాగిస్తున్నాడు. కుమారులు, తమ ఇళ్ళకు రావలసినదిగా ఆయనను పిలిచారు. అకస్మాత్తుగా కుమారుల ఇళ్ళకు వెళితే, కోడళ్ళు తనను భారంగా భావిస్తారనే సందిగ్ధత. తన స్వతంత్రాన్ని కోల్పోతానేమోననే భయం. ''నావల్ల కుదిరినంతవరకు పని చేస్తాను. పనులను చేయలేని వృద్ధాప్యకాలానికి తగినంత డబ్బులను పొదుపు చేశాను. చివరిక్షణం వరకు నా సంపాదనతోనే తినేందుకు కుదిరినట్లయితే, అంతకంటే తృప్తి ఇంకేమి ఉంటుంది?''అని చెబుతుంటాడు. ఆయన భావనను, ఆయన పిల్లలు కూడ ఒప్పుకోక తప్పలేదు. అయితే, సమయం, సందర్భం కుదిరినప్పుడు, తమ తండ్రిని కుటుంబంతోపాటు వచ్చి పరామర్శించి వెళుతుంటారు.

ఈవిధముగా పలువురు చెప్పవచ్చు. ఒక్కొక్కరికి విడుదలకు సంబంధించిన అర్థం వేర్వేరు విధంగా ఉంటుంటుంది. సాధారణ కుటుంబానికి చెందిన ఒక వ్యక్తిని అడిగితే, ఎటువంటి కట్టుబాట్లు లేకుండా కడుపునిండుగా తినగలిగితే, అదే స్వతంత్రమని చెబుతాడు. తన కుటుంబానికి ఆవిధంగా ఆహారాన్ని అందించగలిగితే చాలు అని చెబుతుంటాడు.

మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఒక వ్యక్తిని అడిగినట్లయితే, తను చేయాలనుకునే పనిని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయగలగడమే నిజమైన స్వతంత్రం అని చెబుతాడు. ఆహారం కోసం పోరాడవలసిన పరిస్థితులలో అతను ఉండటమనేది లేదు. ఒక స్థాయికి ప్రాథమిక సౌకర్యాలను కల్పించుకునేందుకు డబ్బులు అవసరం. ఆ డబ్బులు తన దగ్గర ఉంటాయి. అయితే పెద్ద పెద్ద ఆశలను నెరవేర్చుకోలేని విధంగా కొన్ని కొన్ని ఇబ్బందులు ఉంటుంటాయి. పలు

ఒక్కొక్కరికి ఒక్కొక్క విడుదల!

విషయాలలో పట్టువిడుపులతో ఉండాల్సివస్తుంటుంది. కుటుంబ క్షేమంకోసం కొన్ని కొన్ని విషయాలను త్యాగం చేయవలసివుంటుంది.

ఒక ధనవంతుడిని అడిగినట్లయితే, ప్రభుత్వము ఎటువంటి నిబంధనలను విధించకుండా తన కార్యనిర్వహణకు అనుమతించ డమే నిజమైన స్వతంత్రమని చెబుతాడు. పలువిధాలైన కట్టుబాట్లు, నిబంధనలు తన పురోగతిని అడ్డుకుంటున్నాయని గొణుగుతుంటాడు.

ఒక్కొక్కరి జీవితంలో, ఒక్కొక్కరి దృక్కోణంలో స్వతంత్రం అనేది వేర్వేరు అర్థాలను కలిగివుంటుంది. అయితే, అసలైన విషయం ఏమిటంటే, తను చేయాలని కోరుకునే ఏ పనినైనా ఎటువంటి అడ్డంకులు లేకుండా చేసేందుకు తగిన పరిస్థితులు ఉండటమే నిజమైన స్వతంత్రం అని చెబుతుంటారు. ఎదుటివారి స్వతంత్రాన్ని గౌరవించి, ఏది సరైనది, ఏది తప్పు అనే విషయాన్ని గ్రహించి, కార్యనిర్వహణ చేయగల ప్రతిభ అందరికీ ఉన్నది. కఠోరశ్రమతో లభించే విజయాన్ని రుచి చూస్తుండేవారు, అపజయం ఎదురైనప్పుడు కృంగిపోతుంటారు. ప్రతిఫలాలను గురించి కలత చెందని స్థాయికి వాళ్ళను ఈ ప్రపంచం పురోగమించేవిధంగా చేసినప్పుడే నిజమైన స్వతంత్రానికి అర్థం.

అందరికీ తమ జీవితంలో, ఆ తరువాతి స్థాయికి చేరుకోవాలనే ఆతృత ఉంటుంది. పలువురు ఆవిధంగా సాధించలేకపోతుంటారు. కారణం, సదరు వ్యక్తులు పైకెదగాలని ప్రయత్నిస్తున్నప్పుడు, వారిని క్రిందికి లాగేందుకు చాలామంది ఉంటుంటారు. అలాకాకుండా, కుటుంబసభ్యులు, స్నేహితులు వారి యొక్క పురోగతికి తగిన సాయాలను చేయాలి. అందుకు తగిన ఆర్థికబలం వారికి లభించాలి. డబ్బులు మాత్రమే విజయాన్ని తీర్మానించవు.

ఏ పనిలోనైనా లాభనష్టాలు ఉంటుంటాయి. జయాపజయాలు ఉంటుంటాయి. సంతోషమో, కష్టమో ఎదురవుతుంటాయి. వాటిని చూసి బెదిరిపోవడం తగదు. అయితే, ఒక ఉన్నతమైన లక్ష్యం కోసం కృషి చేస్తున్నప్పుడు, రెండింటినీ సరిసమంగా చూడగలిగే మానసిక పరిపక్వత ఉండాలి. అదే మనలను, అన్ని అడ్డంకులను దాటుకుని పురోగమించేందుకు తోడ్పడుతుంటుంది. మీరు కోరుకున్న జీవితం కొత్త మలుపులు తిరిగేవిధంగా వినూత్నంగా ఆలోచిస్తూ కృషి చేయాలి. అందుకు నిరంతర కృషి తప్పనిసరి.

అందుకు తగిన ఓ ఉదాహరణ. నౌకలో ప్రయాణిస్తోన్న ఓ యువకుడు అకస్మాత్తుగా సముద్రంలో పడిపోయాడు. అయితే అతనికి ఈత తెలుసు కాబట్టి, సముద్రంలో మునిగిపోకుండా ఈత కొట్ట సాగాడు. చాలాసేపు ఈదుతూ అలసిపోయిన ఆ యువకుడు, మునిగిపోతోన్న సమయంలో నావికులు అతడిని కాపాడారు. ఆవిధంగా ఆ యువకుడి నిరంతర ప్రయత్నమే అతడిని కాపాడింది.

ఓ పని ద్వారా దేనినైనా సాధించి, పొందుతుండే తృప్తి అనేదే పరిపూర్ణ స్వతంత్రం, అదే మన జీవితాన్ని అర్థవంతమైనదిగా, ఆనందమయంగా మార్చేస్తుంటుంది.

అన్ని సమస్యల నుంచి విడుదల!

అన్ని విధాలైన సమస్యల నుంచి బయటపడటమే విడుదల. నేటి ప్రపంచంలో సంపద లేక వ్యక్తిగత విజయం ద్వారానే విడుదల లభిస్తుంటుందని చాలామంది నమ్ముతున్నారు. నిజం చెప్పాలంటే, విడుదల అనేది మనలను మానసికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా మనలను బంధిస్తుండే సంకెళ్ళనుండి విముక్తిని కల్పించేదే!

మానసిక ఒత్తిళ్ళ నుంచి విడుదల : నిరాశావహ భావనలు, కొన్ని మూఢనమ్మకాలు, ఎడతెగని ఆలోచనలు మనలను మానసిక ఒత్తిడికి గురిచేస్తుంటాయి. కాబట్టి సదరు ఒత్తిళ్ళ నుంచి విడుదలను పొందే మార్గాలను గురించి ఆలోచించాలి. ఆశావహమైన ఆలోచనలు, ఎదురవుతోన్న సమస్యలను గురించిన అవగాహనను పెంచుకోవడం మొదలుపెట్టినప్పుడు విడుదల సుసాధ్యం.

సమయపాలన స్వేచ్ఛ : మన జీవితంలో అత్యంత విలువైనది సమయం. కాలప్రవాహానికి అడ్డుకట్ట వేయలేము. అందుకే సమయపాలనను చక్కగా పాటించినట్లయితే, తగిన విడుదలను పొంది, అన్ని పనులను చక్కగా చేసేందుకు కుదురుతుంది.

ఆర్థికపరమైన విడుదల : ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులకు లోనుకాకుండా ఉండగలగడమే ఆర్థికపరమైన విడుదల. బిల్లుల చెల్లింపులు, అప్పులు అంటూ ఎటువంటి ఒత్తిళ్ళు లేకుండా, ఆర్థికపరమైన అవసరాలకు తగినంత డబ్బులను కలిగివున్నప్పుడు విడుదల లభించినట్లే. ఈ విషయమై తగిన జాగ్రత్తలను పాటించాలి. ఆదాయాన్ని పెంచుకునే మార్గాలు, పెట్టుబడులు, అవసరానికి తగిన ఖర్చులను మాత్రమే చేస్తున్నట్లయితే, ఆర్థికపరమైన విడుదలను పొందినట్లే. ఆ విషయమై ఎటువంటి సమస్యలు ఎదురుపడవు.

సామాజిక ఒత్తిళ్ళ నుండి విడుదల : నేటి డిజటల్ యుగంలో ఎక్కువమంది, తమ అభిప్రాయాలు, పనులకు సంబంధించి ఇతరుల ఆమోదం కోసమే ఎదురుచూస్తున్నారు. ముఖపుస్తకం వంటి అంతర్జాల వేదికలలో తమ అభిప్రాయాలను తెలియజేస్తూ, తోటివారి చప్పట్లు, షేరింగ్స్, అభిప్రాయాలకోసం ఎదురుచూడటం జరుగుతోంది. ఒక పని మీ మనస్సుకు సరైనదని అనిపించినప్పుడు, ఆ విషయమై ఇతరుల అభిప్రాయాలకోసం ఎదురుచూడవలసిన అవసరం లేదు. మీ పనిని మీరు చక్కగా ముగించితే చాలు.

భావోద్వేగపరమైన విడుదల : లేనిపోని విషయాలను గురించి ఆలోచిస్తూ, భయంతో ఇతరుల అభిప్రాయాలకు బందీలైపోతూ, భావోద్వేగపరమైన స్వేచ్ఛను కొంతమంది కోల్పోతుంటారు. ఆ విషయమైన వారికి విడుదల లభించదు. అయితే, ఆ విధమైన చెర నుంచి తప్పకుండా బయటపడాలి. తద్వారా ప్రశాంతమైన మనస్సుతో లక్ష్యంవైపుకు వేగాతివేగంగా పయనించవచ్చు.

ఈవిధంగా అన్ని సమస్యల నుంచి బయటపడినప్పుడు, మన జీవితం ఆనందమయంగా మారిపోతుంటుంది. ●

విడుదల యొక్క అర్థం!

''జీవితంలో ఒక్కోరోజు కూడ కష్టపడుతూ పని చేయాల్సిన అవసరం ఉండదు. నాకు నచ్చిన పని, నేను ఇష్టపడే సమయంలో చేయాలి. ఆవిధంగా చేస్తూ బాగా సంపాయించాలి. పదవీ విరమణ పొందిన తదనంతరం సముద్రతీరాన ఒక అందమైన బంగళాకు స్వంతదారునిగా ఉండాలి. పదవీ విరమణ జరిగిన తదనంతరపు విశ్రాంత జీవితంలో డబ్బులకోసం అవస్థలు పడాల్సిన అవసరం లేకుండా బ్యాంకు ఖాతాలో పొదుపు చేసిన డబ్బులు అధికంగా ఉండాలి. నాకు సంబంధించినంతవరకు ఇదే నిజమైన స్వతంత్రం.'

ఈవిధంగా ఆలోచిస్తుండే యువత సంఖ్య అధికంగానే ఉంటోంది. దైనందిన జీవితంలో ఎదురవుతుండే భారాల పట్ల విరక్తి భావనలతో ఉంటుంటారు. చేసే పనిని ఇష్టపడరు. శరీరానికి, మనస్సుకు ఒత్తిడిని కలుగజేస్తూ శ్రమించడాన్ని ఇష్టపడరు. ఏదైనా ఒక లక్ష్యాన్ని చెప్పి, ఈ స్థాయికి వ్యాపారం చేయాలని చెప్పడాన్ని విని విరక్తిభావనకు లోనవుతుంటారు. 'సంఖ్యల వెనుక పరుగులు పెట్టిస్తున్నారు'అనుకుంటూ గొణుక్కుంటుంటారు. ఏదో ఒక వారాంతంలో ఏదో ఒక కొండప్రాంతానికి లేక ఏదో ఒక సముద్రతీరానికో వెళ్ళినప్పుడు, 'అన్నిరోజులు, ఈరోజులాగ ఉంటే ఎంత బాగుంటుంది?' అనుకుంటూ ఆతృతపడుతుంటారు.

ఇది సాధ్యపడని కల. ఇదొక తప్పుడు కల! స్వతంత్రం అనేది 24 గంటలపాటు విశ్రాంతి, కాలక్షేపాలతో జాలీగా ఉండటం కాదు. ఏ పనిని చేస్తే మన ఉత్సాహాన్ని పొందుతుంటామో, ఆ పనిని చురుకుదనంతో చేసి ముగించడం. మనం ఉన్న రంగంలోని అన్నివిధాలైన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం, దేన్ని చేస్తే మనకు మానసిక తృప్తి లభిస్తుందో, ఆ యా పనులను ఇష్టపూర్వకంగా, ఉత్సాహవంతముగా చేయడం.

'యాభై సంవత్సరాలను దాటుతున్నప్పుడు, విశ్రాంతి తీసుకునేందుకు ఇప్పుడే ఫాంహౌస్‌ను కొనుక్కోండి' అంటూ కొన్ని ప్రకటనలను చూస్తూవుంటాము. మనుషులు ఊరకనే ఉండిపోయేవిధంగా సృష్టించబడలేదు. మనుషులే కాదు, ఈ సృష్టిలో ఏ ఒక్క జీవి, ఊరకనే ఉండిపోయేవిధంగా సృష్టించబడలేదు. కృషే జీవనానికి తారకమంత్రం.

ఊటీ, కులూమనాలి అంటూ యాత్రలకు వెళ్తుండేవారి మనస్సులలో ఓ విధమైన ఆతృత తలెత్తుతుంటుంది. 'ఇదేవిధంగా వంట చేసుకోవలసిన అవసరం లేకుండా సమయానికి భోజనం చేస్తూ, యాత్రా స్థలాలను చూస్తున్నట్లయితే, ఎంత సంతోషంగా ఉంటుంది?'అనే భావన తలెత్తుతుంటుంది. కానీ, మూడు - నాలుగు రోజులలో ఆ యాత్రా జీవనం అలసటగా అనిపిస్తుంటుంది. 'ఎప్పుడు మన సహజ జీవనానికి చేరుకుంటాం?'అంటూ ఉద్యోగం లేక వ్యాపారాన్ని తలుచుకుంటూ మనస్సు ఆందోళనాభరితమైపోతుంటుంది.

పదవీ విరమణను పొంది, ఇంట్లోనే ఉంటున్నవారిని అడిగినట్లయితే, 'ఊరకనే ఉండిపోవడం ఎంత ఇబ్బందికరమైన విషయం?' అనే సంగతి అవగతమవుతుంటుంది. ఇంతకాలంపాటు తమ యొక్క గుర్తింపుగానున్న పనిని, వ్యాపారాన్ని లేక పరిశ్రమను వదిలి, పడక కుర్చీలో కూర్చున్నపాటున జీవితాన్ని ముందుకు నడపడమనేది చాలా కష్టం. అందుకే నేటికాలంలో ఎంతోమంది 60 యేళ్ళ వయస్సును దాటినప్పటికీ విశ్రాంతిని తీసుకోకుండా కృషి చేస్తున్నారు.

విశ్రాంతి, కాలక్షేపాలు అంత్యతావశ్యకమే అప్పుడే శారీరకంగా, మానసికంగా నూతనోత్తేజాన్ని పొందుతూ, మనం అత్యంత ఉత్సాహముతో పనులను చేసేందుకు కుదురుతుంది. అలాగే, విశ్రాంతి, కాలక్షేపం మాత్రమే జీవితంగా ఉన్నట్లయితే, అదొక స్వతంత్ర జీవితం కాదు. విడుదల అనే పదం యొక్క అర్థం ఉత్సాహవంతమైన కృషే అనే విషయాన్ని మనం అర్థం చేసుకోవాలి.

Owned, Published by K.R. NAGARAJAN, Published from 10, Sengunthapuram Mangalam Road, TIRUPUR - 641 604 &
Printed by B. ASHOK KUMAR at RATHNA OFFSET PRINTERS, 40, Peters Road, Royapettah, Chennai - 600 014. Editor : T.J. GNANAVEL


Inners for Winners
RAMRAJ
VESTS
BRIEFS • TRUNKS
EVERYDAY ARMOUR FOR TODAY'S PERFORMERS
Shreyas Iyer - Cricketer
SCAN QR CODE FOR STORE LOCATION
SUKRA SUPER FINE COTTON VESTS
ROMEX SUPERIOR BANIANS
RISE-UP PREMIUM BANIANS
ACOSTE LUXURY INNERWEARS
Breeze Eye Let Vests
WinStripe STRIPED BANIANS
ARCHERY GYM VEST
COMPACT PREMIUM COTTON RIB VESTS
LITTLE STARS KIDS INNERWEARS
Available at Ramraj Showrooms and All Leading Textile Shops | Shop Online at www.ramrajcotton.in

Theata Telupu Monthly - Postal Registration No.TN/TRU/29/2023-2025. Registered with the Registrar of Newspapers for India under No.TNTEL/2017/74075. Day of Publishing : 01-08-2025. Posted at Tirupur BPC on 5th of every month.